# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

గురువారం

05.02.2026


## ఆశీర్వదించండి ఒకసారి అవకాశం ఇవ్వండి

- భగవాన్ లక్ష్మణ్ 6వ వార్డ్ అభ్యర్థి

**నీలాగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 4:**

ఆశీర్వదించి ఒకసారి నన్ను గెలిపించాలని 6వ వార్డ్ ఓటర్లను ప్రచారంలో కొరరు. బుధవారం ఎన్నికల్ల ప్రచారంలో అయన మాట్లాడుతూ కాలనీ లో ఉన్న సమస్యలని తీరుస్తాన్నారు. సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తనన్నారు. వార్డ్ లో మంచి నీటి, సమస్య లేకుండా, సిసి రోడ్లు, విధి లైట్లు ఏర్పాటు చేస్తానన్నారు.వార్డు ఓటర్లు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి భారీ మెజారిటీ తో నన్ను గెలిపించాలని ఓటర్లను కోరారు.



## అభివృద్దే ధ్యేయంగా పని చేస్తా

- ఆశీర్వదించి పట్టం కట్టండి.
- 13 వ వార్డు బీజేపీ కౌన్సిలర్ వెంకట్ రెడ్డి.

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 4 :**



13 వ వార్డు అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని ఓటర్లు భారీ మెజారిటీతో గెలిపించాలని 13 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వెంకట్ రెడ్డి ఓటర్లను కోరారు ఎన్నికల సందర్భంగా బుధువారం ఆయన నీలగిరి వార్త తో మాట్లాడారు చిత్త శుద్ధి తో పని చేస్తానని ఆశీర్వాదించాలని వార్డు అభివృద్ధికి మురికి కాలువల నిర్మాణం, పరిశుద్య పనులు, మంచి నీటి సమస్య పరిష్కరిస్తా నాన్నారు ప్రజా సేవ చేసేందుకు కాన్సిలర్ గా తనకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానాన్నారు.బీజేపీ పార్టీ కి ఓటు వేసి భారీ మెజారిటీ తో నన్ను గెలిపించాలని అయన ఓటర్లను కోరారు.

## జోరుగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

- పెద్ద సంఖ్యలో మద్దతు పలుకుతున్న ప్రజలు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 4 :**

నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని 2,5,7,8, వార్డు లో కాంగ్రెస్ పార్టీ తరపున ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సభ్యులు నాగేష్ శెట్కర్ బుధవారం ఇంటింటికి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ ఎన్నికల ప్రచారంలో ఆయా వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారు ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని నాగేష్ శెట్కర్ ఓటర్లను అభ్యర్థించారు అధికారంలో లేని పార్టీలకు ఓటు వేసి అభివృద్ధి దూరం చేసు కోవద్దని ఆయన కోరారు నారాయణఖేడ్ ప్రాంతం కాంగ్రెస్ పార్టీ హయంలోనే అభివృద్ధి జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 1వ, 2వ వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని చల్మెడ ఇంటింటికి ప్రచారం

- గడిచిన రెండున్నర కాలంలో కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు...
- కారుపై వేసి కాంగ్రెస్ చేసిన మోసాలను తిప్పి కొట్టండి
- అడుగు అడుగున కారు కే మా ఓటు అని ప్రజలంతా నీరాజనం
- బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఒకటవ, రెండవ వార్డులలో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి ప్రతి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ చేసిన మోసాలను ఓటర్లకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి గెలిపించాలని ఆయన ప్రచారం చేశారు.వారి వెంట ఒకటవ వార్డ్ అభ్యర్థి రేగుల లతరాజేశం, రెండవ వార్డ్ అభ్యర్థి ఏనుగు జ్యోతి తిరుపతిరెడ్డిలు పాల్గొని ఓటర్లకు ఓటును అభ్యర్థిస్తూ కారు గుర్తుపై వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## వేములవాడ మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించండి

# నిధుల వరద పారిస్తా.. బండి సంజయ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీఆర్ఎస్ కారు రిపేరైంది.. కాంగ్రెస్ వద్ద పైసలే లేవు: ప్రచార సభలో కేంద్ర మంత్రి నిప్పులు వేములవాడ పట్టణంలోని తిప్పా పూర్, నాంపల్లి, మహంకాళి చౌరస్తాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వేముల వాడ మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి నిధుల వరద తీసుకొచ్చి, రాజన్న క్షేత్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ కారు పూర్తిగా రిపేరైందని, దానిని బాగు చేయడం ఎవరి వల్లా కాదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద కనీసం నయాపైసా నిధులు లేవని, ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. నిధులిచ్చేది మోదీ.. తెచ్చేది నేను అని, అభివృద్ధి కావాలంటే పువ్వు గుర్తుకు ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే బీజేపీ కార్యకర్తలను బెదిరిస్తుంటే పోలీ సులు వంతపాడటం సరికాదని బండి సంజయ్ హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే డీజీపీని, ఎస్పీని ఇక్కడికే రప్పిస్తానని, అరాచకాలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఆగమశాస్త్రానికి విరు ద్ధంగా ఆలయ నిర్మాణాలు చేప డుతూ భక్తుల మనోభా వాలను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావు, ప్రతాప రామకృష్ణ మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## 21వ వార్డులో నరాల శేఖర్ గెలుపుకు బీఆర్ఎస్ నేత పొలాస నరేందర్ ఇంటింట ప్రచారం!

- ప్రచారంలో పాల్గొన్న పరిశీలకులు
- గడ్డం భూమారెడ్డి ముంజ దశగౌడ్
- దొప్పల జలంధర్ సూరినేని
- నర్సింగరావు - అభివృద్ధిని చూచి
- కారుకే మరోసారి పట్టం
- కడుతామంటున్న 21 వ
- వార్డు ప్రజలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో 21 వ వార్డ్ బీఅర్ఎస్ పార్టీ అభ్యర్థి నరాల శేఖర్ గెలుపునకు వార్డులో మాజీ సర్పంచ్ బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పాలాస నరేందర్ ఇంటింట ప్రచారాన్ని నిర్వహించగా వార్డ్ పరిశీలకులు బీ ఆర్ ఎస్ పార్టీ నేతలు గడ్డం భూమారెడ్డి ముంజ దశగౌడ్ దొబ్బల జలంధర్, సూరినేని నర్సింగరావు లు పాల్గొన్నారు. పొలాస నరేందర్ మాజీ సర్పంచ్ బీ అర్ ఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో నరాల శేఖర్ అయాములో గత 10 ఏండ్ల నుండి వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని,మరో మారు నరాల శేఖర్ను గెలిపించి మున్సిపల్ పై బీ ఆర్ ఎస్ జెండాను మరో సారి ఎగురవేసేలా ఆశీర్వదించాలని ఓటర్లను నరేందర్ కోరారు గడ్డం భూమారెడ్డి ముంజదశ గౌడ్, దొబ్బల జలంధర్ సూరినేని నర్సింగరావు వార్డ్ పరిశీలకులు ప్రచారంలో పాల్గొని వార్డులో గత 10 ఏండ్ల నుండి జరిగిన అభివృద్ధి గురించి ఇంటింటికి వివరించి మరో మారు కారుగుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను కోరారు.నరాల శేఖర్ అభ్యర్థి మాట్లాడుతూ,మీ ఆశీర్వాదంతో గత 10 ఏండ్ల నుండి వార్డులో అందుబాటులో ఉండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని,మరో మారు అవకాశం ఇచ్చి మున్సిపల్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.ప్రచారంలో మాజీ కౌన్సిలర్ నరాల లావణ్య,దమ్మ బాస్కర్ ,నేరెళ్ల సందీప్,బెల్ల దిలీప్,ఇప్పాపుల వెంకటేష్,సంజీవ్,అవుటబాబు,బత్తుల చింటు తో పాటుగా పలువురు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## కామారెడ్డి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తాం

- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్డులో గల కింగ్స్ కన్వెన్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల వ్యూహ రచన సదస్సు అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ .రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయబోయే 49 వార్డుల అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, అభివృద్ధియే కాంగ్రెస్ నినాదం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మంత్రంతోనే ప్రజల ముందుకు వెళ్తుందని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. రెండు సంవత్సరాలు నుండి ప్రజల్లో కనపడని ఎమ్మెల్యే మరియు ప్రతిపక్ష నాయకులు. ఎమ్మెల్యే ప్రెస్ మీట్ పెట్టి కరప్షన్ గురించి మాట్లాడుతున్నారు.దయచేసి మీరు ముందు రైతుల రక్తము చెమటతో రూపాయి రూపాయి కూడా వేసి తమ పిల్లల చదువు కోసం భూములు కొంటే ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ భూములు అరోరా కాలేజీకి ధారా దత్తం చేసింది ఎవరు అది చెప్పండి. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ ఇస్తే అమ్ముకుంది ఎవరు ఇవి కరప్షన్ లుకాదా ప్రజలకు దీనిపై సమాధానం చెప్పాలి.మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజల ముందుకు వస్తున్నారు. గత ప్రభుత్వాల హయాంలో కామారెడ్డి పట్టణం ఎదుర్కొన్న నిర్లక్ష్యానికి స్వస్తి పలికి, రాబోయే కాలంలో అద్భుతమైన మౌలిక సదుపాయాలతో పట్టణ రూపురేఖలు మారుస్తాం అని హామీ ఇస్తున్న అన్నారు.వార్డుల వారీగా అభ్యర్థులు అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయనప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలి అన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ప్రజలకు తెలియజేయాలి కోరారు. క్రమశిక్షణతో, ఐక్యమత్యంతో పనిచేసి 49 వార్డుల్లోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టు కోవాలి.కామారెడ్డి పట్టణానికి అభివృద్ధికి సంబంధించి బ్లూ ప్రింట్ రూపంలో



మేనిఫెస్టోలో విడుదల చేస్తున్నాం. అంతర్గత రహదారుల విస్తరణ, అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థ. నీటి సరఫరా, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీటిని నిరంతరాయంగా అందించడం.ఆరోగ్యం & విద్య: ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణ మరియు ప్రభుత్వ పాఠశాలలను 'అమ్మ మోడల్ స్కూల్స్'గా తీర్చిదిద్దడం.ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం (ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ) వంటి పథకాలను అర్హులందరికీ అందిస్తున్నాం.గత పదేళ్లలో పట్టణాన్ని పట్టించుకోని వారు ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని, ప్రజలు వారిని నమ్మే స్థితిలో లేరని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని, ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు, డిపిసిసి జనరల్ సెక్రటరీలు ఇంద్రకరణ్ రెడ్డి, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, సుతారి రమేష్, భీమ్ రెడ్డి, రమేష్ గౌడ్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు మరియు పట్టణంలోని 49 వార్డులలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమములో డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

బుధవారం రోజున ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమము.కమిషనర్ జిహెచ్ఎంసి వారి ఆదేశానుసారము నేడు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం లో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ లోని లాలాపేట్ ఫ్లైఓవర్ , విష్ణుపురి కాలనీ రైల్వే అండర్ బ్రిడ్జ్ మరియు తాళ్లబస్తి రైల్వే అండర్ బ్రిడ్జి పరిసర ప్రాంతాలను శుభ్రపరచడం జరిగి నది.కార్యక్రమంలో జకియా సుల్తానా డిప్యూటీ కమిషనర్ మల్కాజిగిరి సర్కిల్ వారు మాట్లాడుతూ లాలాపేట్ ఫ్లైఓవర్ పైన ప్లాస్టిక్ కవర్లలో చెత్త తెచ్చి అతివేగంగా వెళుతూ విసిరివేయిచున్నారు అని అలా చేయటం వల్ల పాద చారులకు ఇతర వాహనదారులపై పడి ప్రమాదాలు కూడా సంభవించుచున్నాయని అపరిశుభ్రంగా అసౌకర్యం గా ఉంటుందని, అట్టివారికి భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించినారు, గతంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి ఫ్లైఓవర్ పై అనేకసార్లు ప్రమాదాలు కూడా జరిగాయని ప్రజలు దయచేసి ఫ్లైఓవర్ పైన చెత్తలు విసిరివేయడం మానాలని తెలిపినారు, ప్రతి ఇంటికి జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్ కు తమ ఇంటిలోని చెత్తను అందించి ప్రతి నెల 100 రూపాయలు ఇచ్చినట్లయితే మన నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చుదుకోవచ్చని తద్వారా అంటువ్యాధుల ప్రబలకుండా ఉంటాయని అందం అందమైన నగరంగా కూడా ఉంటుందని తెలిపినారు. బహిరంగ చెత్త ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంత కాలనీవాసులకు అవగాహన కల్పించటం మైకుల ద్వారా నిఘా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం తదితర కార్యక్రమాలు చేపట్టుచున్నట్టు




తెలిపినారు రోడ్ల పైన చెత్త మరియు భవన నిర్మాణ వ్యర్థాల వేసిన వారికి భారీ జరిమానాలు విధించుచున్నట్లు గత 2 రోజుల పాటు సుమారు 20వేల వరకు జరిమానాలను విధించినట్లు తెలిపినారు, రోడ్లపై చెత్త వేసి వారికి మరియు భవన వ్యర్థాలు వేసిన వారికి జరిమానాలు విధిస్తూనే ఉంటామని తెలిపినారు కార్యక్రమంలో శ్రీమతి జకియా సుల్తానా డిప్యూటీ కమిషనర్ మల్కాజిగిరి శ్రీ మహేశ్వర్ కార్యనిర్వాహక ఇంజనీరు మౌనిక అసిస్టెంట్ ఇంజనీరు ఘన & వ్యర్ధ మరియు శ్రీనివాస్ సూపర్వైజర్ యాదగిరి జవాన్, బుడంపల్లి గిరి,వసంత అలీ నవాజ్ చిట్టిబాబు ప్రభాకర్ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఏ తదితరులు పాల్గొని శానిటేషన్ ప్రత్యేక కార్యక్రమాన్ని పర్యవేక్షించినారు.

## జోరుగా బిఆర్ఎస్ ప్రచారం

- 9,10వ వార్డులో మాజీ వైస్ చైర్మన్ దీపా నర్సిములు దంపతుల ప్రచారం

**తాండూరు,పిబ్రవరి 4 నీలగిరి వార్త:**

బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. బుధవారం 9,10వ వార్డులలో తాండూరు మున్సిపల్ మాజీ చైర్మన్ దీపా,సావిత్రమ్మ నర్సిములు దంపతులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో చేసింది శూన్యమే అని ఆరోపించారు. ఈ సారి పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగుర వేయడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపుంచాలని కోరారు.



## 7వ వార్డులో జోరుగా బిఆర్ఎస్ అభ్యర్థి ఇర్షాద్ ప్రచారం

**తాండూరు,పిబ్రవరి 4 నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికలో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని మాజీ జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డి అన్నారు. 7వ వార్డు అభ్యర్థి ఇర్షాద్ గెలుపుకోసం ఎన్టీఆర్ కాలనిలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ తోనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో చేసింది శూన్యమే అని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో అధిక స్థానాలు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యకం చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి ఇర్షాద్, శకుంతల, రాములు, బిజె శ్రీనివాస్, విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కారెక్కిన మాజీ ఎంపిటిసి వెంకటేష్ చారీ

- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పైలట్ రోహిత్ రెడ్డి

**తాండూరు,పిబ్రవరి 4 నీలగిరి వార్త :**

పెద్దేముల్ మండలం గాజీపూర్ మాజీ ఎంపీటీసీ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వెంకటేష్ చారి పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. పైలెట్ రోహిత్ రెడ్డి నాయకత్వంలో పని చేసేందుకు పార్టీలో చేరినట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి , మండల సీనియర్ నాయకులు రమేష్, జనార్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ వీరప్ప,ఉప సర్పంచ్ ఎల్లప్ప, చిన్న సంగు, ముస్తఫా, లాలు, అంజి, వెంకట్ గౌడ్,కృష్ణ,వెంకట్, తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ 04/02/2026**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ క్రిస్టియన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ నిర్వహించడం జరిగింది జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 25వేల నోట్ బుక్స్ పంపిణీలో భాగంగా క్రిస్టియన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పంపిణీ చేయడం బుక్స్ కమిటీకి ఆర్థికంగా సహకరించిన వ్యాపారవేత్త షాద్నగర్ ఆకుల కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బుక్స్ కమిటీ చైర్మన్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు ఎల్మర్తి నారాయణ, ఫరూక్నగర్ మండల మాజీ అధ్యక్షులు అనుమారి మురళీధర్ సామాజిక కార్యకర్త నీల రవీందర్ బుక్ కమిటీకి ఆర్థికంగా సహకరించిన వ్యాపారవేత ఆకుల కృష్ణయ్య ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

మేడ్చల్ పరిధిలోని అద్వెల్లి లో శ్రీ రాజరాజేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు స్వామివారి కల్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారి కళ్యాణం తిలకించి ఆ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది, అనంతరం ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన జగద్గురు హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా స్వామివారు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు...ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , ఆలయ ధర్మకర్త రొయ్యలపల్లి మల్లేష్ గౌడ్ ఇతర ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో వికారాబాద్ పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్

- జిల్లా ఎస్పీ లి స్నేహ మెహ్రా, ఐపిఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మునిసిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో,స్వేచ్ఛాయుతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలనే లక్ష్యంతో వికారాబాద్ పట్టణంలో వికారాబాద్ సబ్ డివిజన్ పోలీసులు భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, సమస్యాత్మక ప్రాంతాలు, జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా డీఎస్పీ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కే. రఘు కుమార్ మాట్లాడుతూ, ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసినా, అసాంఘిక శక్తులు తలదూర్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడు 24/7 అందుబాటులో ఉంటుందని, ప్రజల రక్షణే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం అయ్యేలా సహకరించాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ ఫ్లాగ్ మార్చ్‌లో వికారాబాద్ డీఎస్పీ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కే. రఘు కుమార్, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎ ఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు, అలియాబాద్ చైర్మన్ అభ్యర్థి శిరీష కృష్ణారెడ్డి గారిని భారీ మెజారిటీ గెలిపించి ముఖ్యమంత్రి కి కానుకగా ఇవ్వాలని తెలిపారు..అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అలియబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ సహకారం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు..ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ జంగయ్య యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్ ఇతర ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..



## సర్పంచ్‌పై అవమానకర పోస్టు యువకుడిపై కేసు నమోదు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండలం అన్నాసాగర్ గ్రామ సర్పంచ్ పాలకుర్తి స్రవంతి, గత సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించినప్పటి నుంచి గ్రామానికి చెందిన వార్డు మెంబర్ ఎండి నజీర్ తనపై మరియు తన భర్త సాయిగౌడ్‌పై నిరాధార ఆరోపణలు చేస్తూ చెడ్డ ప్రచారం చేస్తున్నాడని ఫిర్యాదు చేశారు.ఈ నెల 1వ తేదీ రాత్రి సమయంలో గ్రామ వాట్సాప్ గ్రూపులో సర్పంచ్‌ను ఉద్దేశిస్తూ అవమానకరమైన సందేశాలు పోస్టు చేయగా, ఈ విషయమై సర్పంచ్ భర్త సాయిగౌడ్ నజీర్‌ను వివరణ అడిగినప్పుడు, “ఏమి చేసుకుంటావో చేసుకో” అంటూ బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అతని నుంచి ప్రాణహాని ఉందని సర్పంచ్ తెలిపారు.సర్పంచ్ స్రవంతి ఫిర్యాదు మేరకు, ఎల్లారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపారు.

# ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ పార్టీ పైనే

- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు,పిబ్రవరి 4 నీలగిరి వార్త :**



తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వార్డ్ నెంబర్ -35 లో కాంగ్రెస్ పార్టీ వార్డ్ కార్యాలయంను ప్రారంభించి వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అఫ్షానియ నూర్ అహ్మద్, వార్డు నెంబర్ -2 ప్రత్యుష మెహన్ చేతి గుర్తు పై వార్డ్ ప్రజలందరూ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూర్ పట్టణ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకీ ఓటేయ్యాడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫథకాలు మా అభ్యర్థుల ప్రచార బ్రహ్మాస్త్రాలు అన్నారు. రెండెళ్ళ కాలంలో తాండూర్ పట్టణంలో దాదాపు 100 కోట్ల అభివృద్ధి పనులు చేశాం అని చెప్పారు. శివాజీ చౌక్ నుండి మల్ రెడ్డి పల్లి వరకు 2 కోట్లతో నూతన రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 లో భాగంగా దాదా 27 కోట్ల రూపాయలతో త్రాగునీటి వాటర్ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందన్నారు. గతంలో వర్గపోరంతో తాండూర్ మున్సిపల్ కౌన్సిల్ కూడ సరిగ్గా నిర్వహించలేదన్నారు .గత పాలకులు నిర్లక్ష్యంతో మున్సిపల్ సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు.తాండూర్ ప్రజలందరూ అధికార పార్టీకీ ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వార్డ్ నెంబర్ -35 నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారసింగ్ గ, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవీగౌడ్ , మాజీ కౌన్సిలర్స్ సర్ధార్ ఖాన్, ఇక్బాల్,ప్రభాకర్ గౌడ్, భీంశంకర్ తో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రామప్రభు అద్వర్యంలో మియాపూర్ లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన కార్యక్రమం

**మియాపూర్ నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ కాలనీల ప్రజారోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో అట్టేపల్లి లక్ష్మీనారాయణ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రోజు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన కార్యక్రమం ను ఆర్ బి ఆర్ అపార్ట్ మెంట్స్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి పి షుగర్, ఈసీజీ, ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ మరియు స్థానిక ప్రజా నాయకుడు అట్టేపల్లి రామప్రభు స్వయంగా ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. ఒమేగా హాస్పిటల్స్ డాక్టర్ వెంకటేశ్వర కుమార్,డాక్టర్ గౌతమ్, డాక్టర్ హరీష్, హాస్పిటల్ సిబ్బంది మరియు దశీజా క్యాన్సర్ సెంటర్ నుండి వచ్చిన ప్రముఖ వైద్యులు భాస్కర్ క్యాన్సర్ నివారణ పద్ధతులు , అధునాతన చికిత్సల గురించి ప్రజలకు వివరించారు. మియాపూర్‌లోని ప్రతీ పౌరునికి నాణ్యమైన వైద్య సమాచారం ఇలాంటి మెడికల్ క్యాంపుల ద్వారా అందాలనేదే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు టీమ్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన కార్యక్రమం ను విజయవంతం చేశారు. మున్ముందు వివిధ హాస్పిటల్స్ కీ చెందిన వైద్యుల సౌజన్యంతో మరిన్నీ హెల్త్ క్యాంపు కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు.



## మున్సిపల్ ఎన్నికల్లో బిజేపీ పార్టీ ని ఆదరించి ఓటు వేయండి

- ఇంటింటి ప్రచారంచేసిన సాహు శ్రీలత లక్ష్మి కాంత్

**తాండూరు,జనవరి 4 నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో బిజేపీ పార్టీ ని ఆదరించి ఓటు వేయండి సాహు శ్రీలత లక్ష్మి కాంత్ ధీమా వ్యకం చేశారు. బుధవారం తాండూరు పట్టణంలోని 24వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. గత ఐదేళ్లలో వార్డులో ఎన్నో అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని అన్నారు. మరో సారి వార్డు ప్రజలు బీజేపీ పార్టీని ఆదరించి గెలుపిస్తే మరింత అభివృద్ధి చేయించి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయం

- మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గడ్డపోతారం ఇంచార్జి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ )**

**కుత్బుల్లాపూర్:**



మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గడ్డపోతారం మున్సిపాలిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం భాగంగా పటాన్చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ కాజిపల్లి 5 మరియు 6 వార్డులో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గద్దె సుష్మా మరియు గండి స్వప్న కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారుడుకి 30 రోజుల్లో జైలు శిక్ష

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన శివరాత్రి దేవయ్య అనే వ్యక్తి గత రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మద్యం సేవించి వాహనం నడుపుతూ 11వ సారి పోలీసులకు చిక్కడం తో ట్రాఫిక్ పోలీసులు సదరు వాహనదారున్ని ఈరోజు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా, సదరు వ్యక్తి ని (30)రోజులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప తీర్పు వెల్లడించినట్లుగా కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న తెలియజేశారు.

## జోనల్ కమిషనర్ తో అభివృద్ధి పనుల పై పి ఎ సి చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ ల సమీక్ష

**శేరిలింగంపల్లి నీలగిరివార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి సమీక్షా సమావేశం జరిపిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు , చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని పిఎ సి చైర్మన్ గాంధీ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. అదేవిధంగా చెరువుల సుందరికరణ, చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్క



తొలగింపు మరియు పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని గాంధీ తెలియచేసారు.దీని పై జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే సానుకూలంగా స్పందించడం జరిగినది.

## 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు

- ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి బృందాలు సమన్వయము తో పనిచేయాలి
- మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రవి

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**




బుధవారము కలెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఎన్నికల నోడల్ అధికారులు, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి , జోనల్ అధికారులతో సమావేశము నిర్వహించారు. ఈ సందర్బంగా పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలోఅన్ని టీం లు సమన్వయము తో ఎన్నికల విధులు నిర్వహించాలని, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి బృందాలు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు.అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్లు నమోదు చేయాలన్నారు.ర్యాలీలు సమావేశాలు నిర్వహించిన పార్టీ ప్రచార ఖర్చులు నిర్వహించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలన్నారు. కరపత్రాలు పోస్టర్లు ఫ్లెక్సీలు ముద్రించినట్లు , ప్రింటర్ మరియు ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రాతినిధ్య చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలని అన్నారు.ఎం సి ఎం సి ద్వారా ఎన్నికలలో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయడం జరగాలన్నారు.ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజువారి దినపత్రికలలో వచ్చే ఫేడ్ న్యూస్ పై దృష్టి సారించాలని సోషల్ మీడియా పై ప్రతిష్టంగా నిఘా ఉండాలన్నారు.ఓటర్లను ప్రలోభరిచేలా డబ్బు మద్యం పంపిణీ ఫ్లయింగ్ స్క్వాడ్లు ఎస్ ఎస్ టి తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

ప్రత్యేక బ్యాంక్ ఖాతా ఓపెన్ చేయాలనీ, అన్ని టీం లు జాగ్రతగా ఉండి వెహికిల్ పరిమిషన్ సరిగా ఉందా లేదా అని చెక్ చేయాలన్నారు.జోనల్ అధికారులు పోలింగ్ ముందు రోజు పోలింగ్ స్టేషన్ లను చెక్ చేసి మౌళిక సదుపాయాలు త్రాగు నీరు, లైట్స్, సి సి కెమెరాలు ,వెబ్ కాస్టింగ్, ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే అదనంగా వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో మీడియా ప్రతినిధులు పోలింగ్ కేందాలలోకి అనుమతి లేదని సూచించారు.డిస్ట్రిబ్యూషణ్ అనంతరము పోలింగ్ సిబ్బంది వారికీ కేటాయించిన పోలింగ్ కేంద్రం లోనే ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో పి ఓ లు ఏ పి ఓల ను నియమించడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందిగా అమలు చేస్తున్నట్లు వివరించారు.ఓటరు అవగాహన పై స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం , ఎం సి సి నియమ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహర మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసామని, పటిష్ట మైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది దని, తనిఖీలు ముమ్మారం చేయడం జరిగిందన్నారు.జిల్లాలో 36 లోకేషన్ల ను గుర్తించి సిబ్బందిని నియమించడం జరిగిందని,పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా తరలించే మద్యం, నగదు పై దృష్టి సారించినట్లు తెలిపారు. వ్యయ పరిశీలకులు రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక అబ్యర్థి ఒక లక్ష వరకు కర్చు పెట్టాల్సి ఉంటుందని, బ్యాంక్ ఎకౌంటు ఓపెన్ చేసి నామినేషన్ వేసిన తేది నుండి పెట్టిన ప్రతి కర్చు కు సంబంధించి ఒచర్ల పై సంతకం తో పోలింగ్ వరకు అయిన ఖర్చులను రికార్డ్ ప్రకారంగా చూపించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ ఓ మంగి లాల్ , ఆర్ డి ఓ వాసుచంద్ర, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు,తాండూర్, వికారాబాద్, పరిగి, కొడంగల్ మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలను పారదర్శంగా నిర్వహించేలా సహకరించాలి

- జిల్లా ఎన్నికల పరిశీలకులు జి రవి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎన్నికల నిబంధనల మేరకు ప్రజాస్వామ్య బద్ధంగా, సామరస్యంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా సహకరించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రవి అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ బరిలో పాల్గొంటున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళి , ప్రచార సరళి, వివిధ అనుమతులు, ఎన్నికల్లో అభ్యర్థులు ఖర్చు చేస్తున్న వివరాల సమర్పణ తదితర అంశాలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు జి.రవి పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగారని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా ఎన్నికల నిర్వహించుకునేలా అందరి సహకారం అవసరం అన్నారు. అభ్యర్థులు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించు కునేందుకు అదేవిధంగా మైకుల వినియోగానికి కూడా ముందస్తుగానే అనుమతులు పొందాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ప్రార్థన స్థలాల్లో ప్రచారం చేయకూడదని, వ్యక్తిత్వాన్ని అవమానపరిచే విధంగా ప్రచారాలు నిర్వహించకూడదని ఆయన అభ్యర్థులకు సూచించారు. రాజకీయ పార్టీలతోపాటు స్వతంత్రంగా పోటీ చేసే అభ్యర్థులకు కూడా అన్ని నిబంధనలను వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ఓటర్లందరికి బూతు స్థాయి అధికారుల ద్వారా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్లే క్రమంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 17 గుర్తింపు కార్డుల్లో ఏదేని



ఒక కార్డును పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చేలా అభ్యర్థులు ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు తెలియజేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కు 48 గంటల ముందుగానే ప్రచారాలు పూర్తి చేసుకోవాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికలు పూర్తి అయిన 45 రోజుల లోపు ఎన్నికల్లో ఖర్చు చేసిన పూర్తి వివరాలను సమర్పించాలని లేనిపక్షంలో గెలిచిన అభ్యర్థుల ఎన్నికను రద్దు చేయడం జరుగుతుందనే విషయాన్ని అభ్యర్థులు గుర్తించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి స్వాగతం పలికిన

- కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరివార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

మేడ్చల్ నియోజకవర్గంలోని అలియాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్మల్కాజ్గిరి పార్లమెంటరీ ఇంచార్జి, రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రచారనికి వచ్చిన సందర్బంగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రశ్ యాదవ్ , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి మంత్రి వర్యులకు ఘన స్వాగతం పలికారు. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన భారీ రోడ్‌షోలో కాంగ్రెస్ పార్టీ జెండాలతో వీధులు మార్మోగిపోయాయి. ప్రజల నుంచి వెల్లువెత్తిన మద్దతు కాంగ్రెస్ పార్టీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి వెనుకబడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రైతులు, కార్మికులు, మహిళలు, యువతకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకు వచ్చాయని, దీనిని కార్యకర్తలు ప్రతి గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, అలియాబాద్, మూడు చింతలపల్లి ఎల్లంపేట్, మున్సిపాలిటీల పై కాంగ్రెస్ జెండా ఎగర




వేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.ఈ ఎన్నికలు కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కాదని, ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీకి ప్రజా వ్యతిరేక శక్తులకు మధ్య జరుగుతున్న పోరాటమని అన్నారు. అలియాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీల చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని, నిజమైన అభివృద్ధి పాలనకు నాంది పలకాలని కార్యకర్తలకు మంత్రి వర్యులు గట్టి పిలుపునిచ్చారు.

# దేవరకొండ పట్టణంలో పట్టు చూపిద్దాం

- ముస్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం
- ప్రజల ఆకాంక్షే మా ఊపిరి
- దేవరకొండ పట్టణంలోని 02వ వార్డులో ఎన్నికల ప్రచారం
- కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించండి
- దేవరకొండ పట్టణంలో ఘనంగా అభివృద్ధి కార్యక్రమాలు
- దేవరకొండ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నాం
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం ప్రజలు బ్రహ్మరథం కడుతున్నారని దేవరకొండ ఎమ్మెల్యే నేనాబాద్ బాలు నాయక్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని 02వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అంకురి శివ ప్రసాద్ కి మద్దతుగా ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఎన్నికల నమూనా బ్యాలెట్ లో సీరియల్ నెంబర్ 01 పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో అంకురి శివ ప్రసాద్ కి గెలిపించాలని 02వ వార్డు ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, పారదర్శక పాలనను అందిస్తోంది మన కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ బిడ్డల కలలను నిజం చేయడమే మా అంతిమ లక్ష్యం.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరడమే మా విజయానికి నిదర్శనం. దేవరకొండ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్ల రూపాయల నిధులను వెచ్చించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని,గత పాలకులు అభివృద్ధి విషయంలో మొద్దు నిద్ర పోయారని విమర్శించారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారి సొంతింటి కళ నెరవేరుస్తున్నామని తెలిపారు.ప్రజా



ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, జీరో వడ్డీ రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, ఉచిత సన్న బియ్యం, సన్న వడ్ల బోనస్, రైతు రుణమాఫీ, 5 లక్షల ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపుదల, రైతు భరోసా మరియు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం విషయంలో విఫలం అయ్యారని మళ్లీ ఎ మొహం పెట్టుకొని ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్లను అడుగుతున్నారని విమర్శించారు. ఫిబ్రవరి 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ ప్రచారంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పున్న శైలజ ఇంటింటా ప్రచారం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పున్న శైలజ వెంకటేశ్వర్లు బుధవారం వార్డులో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని తన హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వేడుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తాను మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రకటించడం జరిగిందని తన గెలుపు ద్వారా వార్డు అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఓటర్లు బ్యాలెట్ పేపర్ లో సీరియల్ నెంబర్ 3న హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను వేడుకున్నారు. ఆమె వెంట గుర్రం విజయలక్ష్మి, మాకం సువర్ణ, మోర జయశ్రీ, ఆలంపల్లి పద్మశ్రీ ,మాకం శ్రీజ, మాకం సునీత, మంగ, బుజ్జి, చిట్టమ్మ ,నాగమణి ,సంగీత ,బుజ్జి, లక్ష్మీ ,సుమలత, మాకం మహేష్, మాకం రమేష్, అయ్యన్న, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ లో చేరిన 10 వ వార్డు కు చెందిన కనుకు రేణుక

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని 10వ వార్డు(కుప్పిరెడ్డి గూడెం) లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10వ వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు కనుకు రేణుక కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి అంజద్ అలి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, నాయకులు కనుకు వెంకన్న, ఆదిమల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## 12వార్డు ప్రజల సేవకే రాజకీయాల్లోకి వచ్చాను:

“12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి శ్రీ జూకూరి విజయఅంజయ్య

“నిండు మనసుతో ఆశీర్వదించండి“

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 4**

మునగాల: కోదాడమున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి జూకూరి విజయ అంజయ్య,బుధవారం వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈసందర్భంగా వారుమాట్లాడుతూ, అధికారం కోసం కాకుండా,వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేయాలనే ఉద్దేశంతోనే పోటీ చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా వార్డును అభివృద్ధి చేసేందుకు తనకు ఒకఅవకాశం ఇవ్వాలని కోరారు. వార్డులో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



## 16వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి ఇంటింటా ప్రచారం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ లోని 16వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా నేనావత్ వినోద్ రాథోడ్ పోటీ చేస్తున్నారు. బుధవారం కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేస్తూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు నీల సుమన్ వార్డు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నేనావత్ వినోద్ రాథోడ్ యువకుడు విజన్ నాయకుడు విద్యావంతుడు గుణవంతుడు ధైర్యవంతుడు సద్గుణాలు కలిగినటువంటి నేనావత్ వినోద్ రాథోడ్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన తెలిపారు . ఆయన వెంట బిజెపి నాయకులు కార్యకర్తలు ఏబీవీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కోమటి కుంట ను అభివృద్ది చేస్తాను

- కోమటికుంట కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది తన్వీర్ హుస్సేన్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

కోమటి కుంట అభివృద్ధికి నిధులు తీసుకుని వస్తానని, ఎల్లప్పుడూ ప్రజలకు అందు బాటులో ఉంటానని సూర్యాపేట రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తన్వీర్ హుస్సేన్ అన్నారు. కోమటికుంట లో ఇంటింటికి ప్రచారం చేసి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను కలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ ఆశీస్సులతో తాను మున్సిపాలిటీ ఎన్నికల్లో రెండో వార్డ్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని , తనను గెలిపిస్తే వార్డులోని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, గ్రామంలో రోడ్లు, డ్రయినేజిల నిర్మాణానికి నిధులు తెస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్ సి సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, పార్టీ నాయకులు కొడకండ్ల దయాకర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కొడకండ్ల వుప్పిరెడ్డి, అప్పారెడ్డి , భరత్ రెడ్డి మాజీ కౌన్సిలర్ గౌరయ్య, కొడకండ్ల ఉపేందర్ రెడ్డి, మామిడి సంజీవ తదితరులు పాల్గొన్నారు.



## 20 వార్డు అభివృద్ధి తన ధ్యేయం

- 20 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

20 వార్డు అభివృద్ధి తన ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 20వ వార్డు ప్రజలను ఆమె కలిసి తన బ్యాలెట్ పేపర్ లోని మూడవ నెంబర్లో గల హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు. బుధవారం డబల్ బెడ్ రూమ్ లో గల ఓటర్లను ఆమె కలిసి ఓటు అభ్యర్థించారు.ఆమె వెంట గుర్రం విజయలక్ష్మి ,మాకం సువర్ణ ,అలంపల్లి పద్మశ్రీ, మాకం శ్రీజ ,మాకం సుమలత, మంగ, తదితరులు ఉన్నారు.



## జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీ ని స్వాగతించిన రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్**

**04/02/2026**



మొదటి సారి తెలంగాణ రాష్ట్రంలో మహబూబ్ నగర్‌లో నిర్వహించిన విజయ సంకల్ప్ సభలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నితిన్ నభీన్ ని కలిసి స్వాగతించడం ఎంతో ఆనందంగా, గర్వంగా అనిపించిందని నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సభలో కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచందర్ రావు, పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణ, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్ , శ్రీ ఆశిష్ షెల్లార్ , మహారాష్ట్ర మంత్రులు, ఎంఎల్సీలు, ఏవీఎన్ రెడ్డి, కొమరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు గౌతమ్ రావు అశోక్ కుమార్, ఉమ్మడి జిల్లా రాష్ట్ర నాయకులు ఆచారి నాగురావు, నమోజీ , కట్ట సుధాకర్ తదితర ప్రముఖులు పాల్గొని సభకు మరింత ప్రాధాన్యత తీసుకువచ్చారు.ఉమ్మడి పాలమూరు జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై బీజేపీ పట్ల ఉన్న అపారమైన విశ్వాసం మరియు ఉత్సాహాన్ని మరోసారి చాటిచెప్పారు. నితిన్ నభీన్ ప్రేరణాత్మక, ఉత్తేజభరిత ఉపన్యాసం కార్యకర్తల్లో కొత్త జోష్ నింపింది. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ విజయానికి ఈ సభ బలమైన సంకల్పంగా, చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందన్నారు...

## క్యాటరింగ్ కార్మికునికి న్యాయం చేసిన

- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రోడమేస్త్రి నగర్ గాజులరామారం నివాసి విట్టల్ అనే కార్మికుడు క్యాటరింగ్ ఓనర్ దేవేందర్ దగ్గర గత కొన్ని నెలలుగా పని చేస్తున్నా విట్టల్ కి.. రావలసిన 30000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, విట్టల్ పట్ల క్యాటరింగ్ ఓనర్ దేవేందర్ నిర్లక్ష్యం వహిస్తూ విట్టల్ కి ఇవ్వాల్సిన 30000/- వేల రూపాయలు ఇవ్వకుండా ఏదో ఒకటి చెప్పి పంపించేవాడు క్యాటరింగ్ లో పనిచేస్తున్న విట్టల్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని రెస్టారెంట్లలో పనిచేసే క్యాటరింగ్ మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి విట్టల్ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు, వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన క్యాటరింగ్ ఓనర్, దేవేందర్ దగ్గరికి వెళ్లి క్యాటరింగ్ లో పనిచేసిన విట్టల్ కి మొత్తం 30000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, విట్టల్ కి ఇప్పించడం జరిగింది.విట్టల్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.




## 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైయస్ కరుణాకర్ ప్రచారం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని సంతోషిమాత కాలనీ సంజయ్ కాలనీ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏకుల కర్ణాకర్ బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను నగర పంచాయతీకి వార్డు కౌన్సిలర్ గా పని చేశానని కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట అంకూరి పెద్ద మల్లయ్య, అంకురి శివ, కొండ్రపల్లి రమేష్, కామోజు విజయ్, అంకురి దానయ్య, లింగయ్య ,రాములు, శ్రీను, తదితరులు ఉన్నారు.



## ఐదవ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జక్కుల రాజేశ్వరి ఇంటింటా ప్రచారం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఐదో వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జక్కుల రాజేశ్వరి శ్రీనివాస్ యాదవ్ బుధవారం వార్డులోని ఓటర్లను కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్పు కోసం అభివృద్ధి కోసం వార్డు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తాను పనిచేస్తానని తెలిపారు. బ్యాలెట్ పేపర్లో సీరియల్ నెంబర్ 2 కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను వేడుకున్నారు.



# యాప్ పేరుతో రైతులకు యూరియా అగచాట్లు
# మునగాల మండలంలో వ్యవసాయ రైతులు ఆందోళన




**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 4**

మునగాల మండలంలో రైతులు తీవ్ర యూరియా సంక్షోభాన్ని ఎదుర్కొం టున్నారు. నాట్లు వేసి నెల రోజులు దాటుతున్నా పంటలకు అత్యవసరమైన యూరియా అందక రైతులు ఆందోళనలో ఉన్నారు. పంట కీలక దశలో ఉండగా యూరియా లేకపోవడం వల్ల దిగుబడులు దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది.తెలంగాణ ప్రభుత్వం యూరియా దోపిడీని అరికట్టేందుకు యాప్ ద్వారా మాత్రమే యూరియా కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చింది. కానీ క్షేత్రస్థాయిలో ఈ వ్యవస్థ రైతులకు మేలు చేయడం కన్నా మరింత ఇబ్బందులకు కారణమవుతోంది.“ యాప్ ఎంట్రీ లేదు”, “సిస్టమ్ డౌన్”, “సర్వర్ పని చేయడం లేదు” మీ చరవాణి ద్వారా బుక్ చేసుకోగలరు అంటూ రైతులను దుకాణాల చుట్టూ తిప్పుతున్నారు.మరోవైపు యూరియా రవాణా సక్రమంగా లేక గోడౌన్ల నుంచి గ్రామాలకు స్టాక్ చేరడం లేదు. ఇదే అవకాశంగా చేసుకుని కొందరు ఎరువుల దుకాణదారులు యూరియాను బహిరంగంగా ఇవ్వకుండా, వెనుకదారుల్లో రూ.350 నుంచి రూ.400 వరకు అక్రమ ధరలకు అమ్ముతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయకపోవడంతో మంచి ఉద్దేశంతో తీసుకొచ్చిన యాప్ వ్యవస్థే ఇప్పుడు రైతులకు శాపంగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి. వెంటనే యాప్ లోపాలను సరిచేసి, యూరియా సరఫరారవాణా వ్యవస్థను గాడిలో పెట్టి, అక్రమ ధరలకు అమ్మే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# 42 వ వార్డు అభివృద్ధి కోసం మరొకసారి గెలిపించగలరు

- బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి అంగిరేకుల నాగార్జున

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలో 42 వార్డులో బిఆర్ ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న అంగిరేకుల నాగార్జున వార్డులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వార్డుకు చెందిన మహిళలు యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి 42 వార్డు కౌన్సిలర్ గా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకుని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం చేసినట్లు చెప్పారు. వార్డులో ఏ సమస్య ఉన్న తాను మున్సిపల్ అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారాన్ని కృషి చేశానని, వార్డులో రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేశానని చెప్పారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మినీ ట్యాంక్ బండ్ ను అద్భుతమైన రీతిలో నిర్మాణం చేశారని, అంతేకాకుండా వీధులలో రోడ్ల నిర్మాణం చేశారని ఆయన అన్నారు. తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వార్డులో ఒక ప్రశాంతమైన వాతావరణం ఏర్పడే విధంగా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. తనకు గతంలో ఏ విధంగా సహకారం అందించారో అదేవిధంగా ఇక ముందు కూడా వార్డు ప్రజలు సహకారం అందించాలని, మరోసారి కౌన్సిలర్ గా గెలిపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన నాయకులు శంకర్, నరేష్, మధు, పరమేష్, జానీ ,మహేష్,పవన్ రాజేష్, వీరయ్య, గోపీనాథ్, మంజుల,నజియా, నీలిమ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం మొండి వైఖరి పై పోరుబాట

- ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాల పిలుపు.
- సిఐటియు మండల నాయకులు బచ్చలకూర స్వరాజ్యం.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 04**



మునగాల:మండలపరిధిలోని రేపాల గ్రామంలో ప్రాథమికఆరోగ్య కేంద్రంలో, కార్మిక సంఘాల ముఖ్యనాయకులు మునగాల మండలసి.ఐ.టి.యు. అధ్యక్షులు బచ్చలకూర స్వరాజ్యం, వ్యవసాయకార్మిక సంఘం కార్యదర్శి సోమపంగు జానయ్య,కలిసి డాక్టర్ వినయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టబోయే సార్వత్రిక సమ్మెను చారిత్రాత్మక విజయవంతం చేయాలనివారు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా జిల్లాలోని వివిధ పరిశ్రమల సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి తమ నిరసనను గళం వినిపించాలని నాయకులు కోరారు.అలాగే కేంద్ర ప్రభుత్వ ధోరణిపై తీవ్రంగా మండిపడ్డారు. కార్మికులు దశాబ్దాల కాలంగా పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు.పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, యజమానులకు కొమ్ముకాసే విధంగా కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం వల్ల భవిష్యత్తులో కార్మిక భద్రత ప్రశ్నార్థకంగా మారుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటి ప్రాథమిక అంశాలను కూడా విస్మరించి, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా చట్టాలను సవరిస్తున్నారని విమర్శించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కార్మికుల ఐక్యత చాటాల్సిన సమయం ఆసన్నమైందని, హక్కుల రక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని నేతలు స్పష్టం చేశారు. మునగాల మండల వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ ఫిబ్రవరి 12న విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొనాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ వెళ్లి సమ్మె ఆవశ్యకతను వివరిస్తామని, ప్రతి కార్మిక కుటుంబం ఈ పోరాటంలో భాగస్వామ్యం కావాలని కోరారు. సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక పంపాలని,అప్పుడే కార్మికుల ఆకాంక్షలు నెరవేరుతాయని వారు ఈసందర్భంగా ఉద్ఘాటించారు. ఈకార్యక్రమంలో ప్రాథమికఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేయడానికి రాజకీయాలలో కి వచ్చాను

- 45 వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించగలరు
- స్వతంత్ర అభ్యర్థి నరేంద్రుని సత్యలక్ష్మి సోమన్న

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రజలకు సేవ చేయడానికి వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నానని 45వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి నరేంద్రుణి సత్యలక్ష్మి సోమన్న అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 45 వార్డ్ నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నరేంద్రుణి సత్యలక్ష్మి సోమన్న పోటీ చేస్తున్నారు. 45 వ వార్డులో ఇంటింటికి వెళ్లి కుర్చీ గుర్తుకు ఓటు వేయాల్సిందిగా వారు ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశం తోనే రాజకీయాలకు వస్తున్నట్లు చెప్పారు. రాజకీయాలు ప్రజాసేవకు మంచి వేదికగా ఉంటుందని తాను కౌన్సిలర్ అయితే వార్డులోని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి అధికారులతో మాట్లాడుతానని చెప్పారు. ఎవరికైనా ఇంటి నిర్మాణంలో ఇబ్బందులు ఉంటే మున్సిపల్ అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని చెప్పారు. వార్డులో ప్రతి ఆరు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపులు పెడతామని, ఆడపిల్ల పుడితే ఆర్థిక సాయం చేస్తామని, ఆడపిల్ల చదువుకు, వివాహానికి సహాయం చేస్తామని అన్నారు. ఎవరైనా చనిపోతే వారికి సహాయం చేస్తామని చెప్పారు. కాబట్టి తమకు ఒకసారి అవకాశంఇవ్వాలని కౌన్సిలర్ గా గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# అవినీతిని పెంపొందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధిని మరిచి అవినీతిని, అక్రమాలను పెంపొందిస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 39 వవార్డు అభ్యర్థి దంతాల సాయిప్రియ సందీప్ తరుపున బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో సూర్యాపేట పట్టణం వేల కోట్ల రూపాయలతో ఎంతో అభివృద్ధి జరిగిందని చెప్పారు. గతంలో కొట్లాటలు, కేసులు వుండేవని, దందాలు, చందాలు నడిచేవని, 2014 తరువాత తమ పరిపాలనలో సూర్యాపేట ప్రశాంతంగా వుందని అన్నారు. అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. మరొకసారి సూర్యాపేట పట్టణం అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి తీరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 39 వ వార్డు అభ్యర్థి దంతాల సాయి ప్రియ సందీప్, ఉప్పల ఆనంద్, పుట్ట కిషోర్, వెంపటి సురేష్ , నాయకులు గోపగాని వెంకట నారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ,భారత రామనాదం, వనమా విద్యాసాగర్, పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# “ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో

- షేక్ మైరుద్దీన్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబసభ్యులు“

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 04**

మునగాల:మండలపరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన షేక్ మాహిరుద్దీన్, ఇటీవల కాలంలో రోడ్డు యాక్సిడెంట్ ప్రమాదంలో చనిపోవడం జరిగింది, వారి జ్ఞాపకార్థం ముకుందాపురం గ్రామ సమీపంలో ఉన్న, ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో వారి కుటుంబసభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈకార్యక్రమంలో ఆశ్రమ నిరవకురాలు నాగిరెడ్డి విజయమ్మ,మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కుటుంబాలలో జరుపుకునే పుట్టినరోజు వేడుకలు, పెళ్లిరోజు వేడుకలు, సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తే బాగుంటుందని, ప్రతి ఒక్కరు కూడా ఇలాగే స్పందించి మీ మీ కుటుంబాలలో జరిగే వేడుకలలో భాగంగా అనాధ వృద్ధాశ్రమాలకు,చేయూతనివ్వాలనివారు కోరారు, ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్,షేక్ నాగుల్ మీరా, షేక్ షఫద్దీన్,షేక్ రఫీ.పాతకోట్ల నాగరాజు.కొత్తపల్లి అంజయ్య.లంజపల్లి శ్రీను.తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యం

- ఎమ్మెల్యే కేవీఆర్

**కామారెడ్డి**



అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యం: ఎమ్మెల్యే కేవీఆర్ అవినీతి రహిత మున్సిపాలిటీ బీజేపీతోనే సాధ్యమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలో పర్యటించారు.అవినీతి రహిత మున్సిపాలిటీ బీజేపీతోనే సాధ్యమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల కోసం బుధవారం ప్రచార రథానికి క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు.

**ప్రజలకు అందుబాటులో ఉంటూ..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే వారినే కౌన్సిలర్‌గా గెలిపించాలన్నారు. గతంలో మున్సిపాలిటీని అవినీతి ఊబిలోకి నెట్టారని, రూ. కోట్ల అప్పులు చేస్తే ఇప్పుడిప్పుడే మున్సిపాలిటీ అప్పుల నుంచి కోలుకుంటుందన్నారు. గత రెండేళ్లలో మున్సిపాలిటీలో అవినీతి తగ్గిందని, దానిని పూర్తిగా రూపు మాపడం ఒక్క బీజేపీతోనే సాధ్యమని తెలిపారు.

**గత పాలకవర్గాల హయాంలో..**

గత పాలకవర్గాల హయాంలో బడా బాబులు బకాయిలు చెల్లించలేదని, తాను గెలిచాక ఏడాదికి రూ.6 కోట్ల ఆదాయం ఉంటే ఇప్పుడు రూ.16 కోట్లకు పెంచామని కేవీఆర్ అన్నారు. పన్నులు సరిగ్గా చెల్లిస్తే మున్సిపాలిటీకి ఏటా రూ.24 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.16 నుంచి రూ.18 కోట్లు ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం రూ.6 కోట్లు ఇస్తుందని, ఇవన్నీ కలిపితే మున్సిపాలిటీకి ప్రతి ఏడాది రూ.50 కోట్ల ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. ఇందులో నుంచి రూ. 16 కోట్ల ఖర్చు పోయినా మిగతా ఆదాయంతో వార్డుకు రూ.75 లక్షల చొప్పున కేటాయిస్తే మూడేళ్లలో సమస్యలు దూరం అవుతాయన్నారు. ఈ విధంగా ఆదాయం వచ్చి వార్డుల అభివృద్ధి జరగాలంటే కేవలం బీజేపీతోనే సాధ్యమని తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో నీతి, నిజాయితీగా పనిచేసే వారికి ఓటు వేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# 10వ వార్డులో మార్పుకు నాంది
# సంగీత శ్రీకాంత్ ప్రజా ప్రస్థానం

- సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంగీత శ్రీకాంత్ ప్రజా ప్రస్థానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 10వ వార్డు అభ్యర్థి సిరిగిరి సంగీత శ్రీకాంత్ ఇంటింటా ప్రచారం ద్వారా ప్రజల్లో విశేష స్పందన పొందుతున్నారు.ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇస్తూ ముందుకు సాగుతున్న ఆయన ప్రచారం వార్డులో ప్రత్యేక ఆకర్షణగా మారింది.రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పేదలు, మహిళలు, యువత సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని సంగీత శ్రీకాంత్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను వివరించిన ఆయన, పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.10వ వార్డులో మార్పు కోరుతున్న ప్రజల ఆశలతో కాంగ్రెస్ శిబిరం మరింత బలపడుతున్నట్లు ప్రచారం ద్వారా స్పష్టమవుతోంది.

# క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాలి

**ఖమ్మం నీలగిరి వార్త ఫిబ్రవరి 3:**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం పట్టణంలోని ఎస్.ఆర్ & బీజీ ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జూ వాలజీ విభాగం మరియు భాగ్య సెల్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పీహెచ్‌సీ కూసుమంచి వైద్యాధికారి డా. ఈ. సాయి కుమార్ ముఖ్య వ్యక్తిగా హాజరై పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా క్యాన్సర్ గురించి విస్తృతంగా వివరించారు ఈ సందర్భంగా. ఆయన మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఉద్దేశ్యం ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంచడం, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం, సకాలంలో నిర్ధారణ చేసి సరైన చికిత్స అందించడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమేనని అన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా లక్షల మందిని ప్రభావితం చేస్తున్న క్యాన్సర్ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా ఉందని తెలిపారు. అనారోగ్యకరమైన జీవనశైలి, పొగాకు వినియోగం, మద్యం సేవనం, జంక్ ఆహారం, శారీరక చురుకుదనం లేకపోవడం వంటి కారణాలు క్యాన్సర్‌కు దారితీస్తాయని వివరించారు. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమమైన వ్యాయామం, పొగాకు రహిత జీవనం మరియు అవసరమైన సమయంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక రకాల క్యాన్సర్లను ముందుగానే గుర్తించి నియంత్రించవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా నివారణే ఉత్తమ చికిత్స అనే అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని




సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం.డి. జకీర్, వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ శ్రీనివాస్, విభాగాధిపతి చంచు రత్నయ్య, భాగ్య సెల్ సమన్వయకర్త బి. వెంకటేశ్వర్లు, డా. ఎం. సునందతో పాటు వైద్య విభాగం నుండి వి. సుబ్రహ్మణ్యం (డెమో), రమణ (డీవీఎల్ఎం), సత్యనారాయణ (ఎన్‌సీడీ జిల్లా సమన్వయకర్త) తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం లో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో మెనూ ను ఖచ్చితంగా అమలు చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు ఆదేశించారు. మండలం లోని సదాశివాపురం ప్రభుత్వ పాఠశాల ను బుధవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం ను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ అమలు చేయాల్సిందేనన్నారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాఠశాలలో వెనకబడిన విద్యార్థుల పై ఎక్కువగా పొకస్ పెట్టాలని సూచించారు. పదో తరగతి లో నూరు శాతం సాధించేలా కార్యవరణ ను రూపొందిచినట్లు తెలిపారు. వెనకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సాదించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమస్యతో అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. పరీక్షల సమయం గడువు దగ్గరకు వస్తున్నందున్న విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షలంటే భయం పోయేలా వారిలో చైతన్యం నింపాలని సూచించారు. సీఎం కప్ క్రీడలను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పల్లా రవికుమార్ ఉపాధ్యాయుధాలు సత్యవతి లు ఉన్నారు.




# విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
నాణ్యమైన విద్యతో ప్రభుత్వ
- గురుకులాలకు పెరుగుతున్న
ప్రజాదరణ- సోషల్ జస్టిస్ డే
వేడుకలలో పాల్గొన్న కలెక్టర్

**ఎర్రుపాలెం, నీలగిరి వార్త ఫిబ్రవరి 4:**

పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతిపెద్ద బహుమతి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం ఎర్రుపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ సామాజిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజంగా తెలంగాణలో నిర్మించే దిశగా ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వేను విజయవంతంగా నిర్వహించి, రిపోర్టును ఫిబ్రవరి 4, 2025న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిందని అన్నారు. కుల, మత విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడం కోసం సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. సామాజిక న్యాయం ఉన్న సమాజాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలను వినియోగించుకుంటూ పిల్లలు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుంటే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చు చేసి మంచి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన డైట్,



కాస్మొటిక్ ఛార్జీలు, ఇతర మౌళిక వసతులు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ గురుకులాలకు ప్రజల నుంచి మంచి డిమాండ్ ఉందని అన్నారు. మంచి విద్యాసంస్థల్లో నేడు పిల్లలు చదువుతున్నారని, అనేక ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ల్యాబ్, క్రీడలు ఆడేందుకు వసతులు మన గురుకులాల వద్ద ఉన్నాయని తెలిపారు. పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు మనం ఇచ్చే అతి పెద్ద బహుమతి అవుతుందని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లో రిగ్రెట్ ఫీల్ కాకుండా ఉండాలని అన్నారు. చదువు, క్రీడలు, మనం చేసే పనిలో పిల్లలు తమ ఎనర్జీనీ 100 శాతం అందించాలని అన్నారు. విజయం వెంటనే రాదని, అనేక ఓటములు, అడ్డంకులను అధిగమిస్తేనే మంచి విజయం సాధ్యం అవుతుందని అన్నారు. రాబోయే 10, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఎర్రుపాలెం మండల తహసీల్దారు ఉషా శారద , ఎంపిడివో బి. సురేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కేటీపీఎస్ ఉద్యోగి మృతి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**



ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన తేజావత్ బాస్ (57) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుడు కు భార్య. ఇరువురు కుమారులు ఉన్నారు.మృతుడు పాల్వంచ కేటీపీఎస్ లో జేపీఏ, ఓడీఎస్ అండ్ టీ ఉద్యోగి గా పని చేస్తున్నాడు. ఇటీవల అనారోగ్యం కు గురై బాధపడుతూ మృతి చెందాడు. మరో మూడేళ్ల లో పదవీ విరమణ పొందనున్నారు. గ్రామాభివృద్ధి లో కీలకపాత్ర పోషించేవారని స్థానికులు వాపోతున్నారు. ఆయన మృతదేహం ను వివిధ శాఖల అధికారులు, స్థానికులు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి ని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారి లో సర్పంచ్ ధీరావత్ ఆశోక్రాణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సోసైటీ మాజీ చైర్మన్ బాలాజీ, ట్రాన్స్ కో డీఈఈ ధీరావత్ కోటేశ్వరరావు, తేజావత్ రామదాసు తదితరులు ఉన్నారు.

# పాముకు పాలు పోశాం.. అది విషం కక్కింది!

- బీఆర్ఎస్ 'రంగుల' మోసాలపై
పొంగులేటి నిప్పులు
- ఏ ముఖం పెట్టుకుని ఓట్లు
అడుగుతారు?
- కల్లూరు గడ్డపై 'గులాబీ'
గూండాయిజం సాగనివ్వం!

**ఖమ్మం (కల్లూరు), నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 4:**

"అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేని అసమర్థులు.. ఇప్పుడు రంగురంగుల కండువాలు వేసుకుని మాయ మాటలతో వస్తున్నారు. గతంలో మనం ఒక వ్యక్తిని నమ్మి గెలిపించుకుంటే.. పాముకు పాలు పోసినట్లు అయ్యింది. ఆ పాము ఇప్పుడు విషం కక్కుతోంది!" అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై ధ్వజమెత్తారు. బుధవారం కల్లూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్ షోలో ఆయన ప్రసంగం విపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది.

**సొల్లు పురాణాలు చెప్తే సరిపోతుందా?**

వార్డుల్లోకి వస్తున్న బీఆర్ఎస్ నాయకులను నిలదీయాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. మీ దగ్గర ఎమ్మెల్యే లేడు, మంత్రి లేడు, పోనీ నిధులు తెచ్చేందుకు ముఖ్యమంత్రి లేడు. మరి ఏముందని ప్రగల్భాలు పలుకుతున్నారు? ఎలా అభివృద్ధి చేస్తారో ప్రజలకు స్పష్టంగా చెప్పండి" అని సవాల్ విసిరారు. మభ్యపెట్టే మాటలు, సొల్లు పురాణాలు చెప్పి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తే కల్లూరు ప్రజలు చూస్తూ ఊరు కోరని హెచ్చరించారు.

**చందాలకి.. దందాలకి ఇక సెలవు!**

గత ప్రభుత్వంలో సాగిన చందాల, దందాల రాజకీయాలకు ఈ గడ్డపై ఇక



స్థానం లేదని మంత్రి స్పష్టం చేశారు. విపక్ష నాయకులు, వారి తొత్తులు అహంకారంతో మాట్లాడుతున్నారని, వారి అహంకారాన్ని అణిచివేయాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. "ఇది నా గడ్డ.. నా ఊరు. ఇక్కడ పుట్టి పెరిగిన వాడిగా చెప్తున్నా.. అభివృద్ధి చేసే సత్తా నాకుంది. చేతకాని వారు పగటి కలలు కంటున్నారు" అని ఎద్దేవా చేశారు.

**అసమర్థులకు బుద్ధి చెప్పే విప్లవం..**

20కి 20 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీఆర్ఎస్ అసమర్థతకు చరమగీతం పాడాలని మంత్రి పిలుపునిచ్చారు. నాయకులు రానక్కర్లేదని, ప్రజలే ఒక విప్లవంలా కదిలి హస్తం గుర్తుకు ఓటు వేసి విపక్షాల అడ్రస్ గల్లంతు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజాస్వామ్యపాలన



కలుపు మందుకు
అలవాటు పడ్డ
పంట చేలో కలుపు మొక్కలు

దోచుకునేందుకు
అలవాటు పడ్డ
ప్రజాస్వామ్యంలో అవినీతి పాలకులు

---- కట్టెకోల చిన నరసయ్య

# విద్యార్థుల వైకల్యాల గుర్తింపు శరవేగంగా పూర్తి చేయాలి

- గుర్తింపు ప్రక్రియ పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు...

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**



ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులలో ఉన్న వైకల్యాల గుర్తింపు ప్రక్రియను శర వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం స్పెషల్ ఎద్యుబేటర్స్ తో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాదారు...ప్రతీ పాఠశాల లో విద్యార్థులను తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు.. వారిలో ఉన్న లోపాలకను గుర్తించి అస్సైన్ చేయాలని సూచించాడు.విద్యార్థి లోపం మ గుర్తించిన తరువాత ప్రభుత్వం వారికి అవసరమైన యంత్రాల పరికరాలు, నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు. జాతీయ విద్యా పరిరక్షణ సంస్థ అధ్వర్యంలో నిభ్వహించే సర్వేను ఉపాధ్యాయులుపరికరాలు, నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు. జాతీయ విద్యా పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే సర్వే ను ఉపాధ్యాయులు బాధ్యత గా తీసుకోవాలని సూచించారు. తొలుత ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల లోపాలను గుర్తించాలని... ఆ తరువాత స్పెషల్ ఎద్యుకేటర్స్ రెండో విడత లో సర్వే చేసి నిర్ధారిస్తారని పేర్కొన్నారు. రాజేశ్వరపురం, చెరువుమాచారం. నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేలకొండపల్లి బాలికల ఉన్నత పాఠశాల లను నాలుగు క్లస్టర్స్ గా విభజించినట్లు తెలిపారు. మండలం లోని ప్రాథమిక పాఠశాల లు - 40, ప్రాథమికొన్నత పాఠశాలలు-5, ఉన్నత పాఠశాలలు - 13 లో సర్వేను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు. సర్వే గుర్తింపు లో నిర్లక్ష్యం చేస్తే సహించేది. లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు. కృష్ణారావు. నరేష్, సాంబశివరావు లు ఉన్నారు....

# వరంగల్ జిల్లాలో బొగ్గు రవాణా వల్ల కలిగే?

- పర్యావరణ, ప్రజారోగ్య
సమస్యలపై
లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని
ప్రశ్నించిన.- వరంగల్ ఎంపీ
డా.కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లాలో బొగ్గు రవాణా వల్ల కలిగే పర్యావరణ, ప్రజారోగ్య సమస్యలపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు రవాణా, దానికి అనుబంధ లాజిస్టిక్స్ కారణంగా రహదారి, రైలు మార్గాల్లో కాలుష్యం పెరుగుతోందా? వరంగల్ జిల్లాపై దాని ప్రభావం ఏ మేరకు ఉందో అధ్యయనం చేశారా? దుమ్ము కాలుష్యం తగ్గించేందుకు, ప్రజల భద్రత కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారో వివరాలు ఇవ్వాలని ఎంపీ డా.కడియం కావ్య ,కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని కోరారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు అడిగిన ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వరంగల్‌కు సమీపంలో ఉన్న బొగ్గు గనులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి ప్రాంతంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (రాజజూ) ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజూ సుమారు 4 వేల టన్నుల బొగ్గును భూపాలపల్లి గనుల నుంచి ఉప్పల్ రైల్వే సైడింగ్‌కు రహదారి మార్గంలో టార్పాలిన్ కవర్లు వేసిన లారీల ద్వారా సుమారు 56 కిలోమీటర్ల మేర తరలిస్తున్నట్లు తెలిపారు. బొగ్గు రవాణా ప్రభావాలపై జూు=× ద్వారా గాలి నాణ్యత, శబ్ద కాలుష్యం, నీటి నాణ్యత, సామాజిక అంశాలపై అధ్యయనాలు నిర్వహించామని, ట్రాఫిక్ ప్రభావ అంచనా నివేదికలు కూడా సిద్ధం చేశామని మంత్రి పేర్కొన్నారు. పర్యావరణ అనుమతుల నిబంధనలు, కేంద్ర పర్యావరణ శాఖ, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తున్నామని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి పర్యావరణ అనుసరణ నివేదికలు సమర్పిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. డ్రైవర్లకు బ్రెత్ అనలైజర్ పరీక్షలు నిర్వహిస్తూ రోడ్డు భద్రతపై కూడా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. బొగ్గు రవాణా కారణంగా వరంగల్ ప్రాంత ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలు లేకుండా చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈమేరకు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థి తులకు ఇవి సరిపోతాయా? అంటూ ఎంపీ డా.కడియం కావ్య ప్రశ్నించారు. బొగ్గు లారీల వల్ల గ్రామాల గుండా దుమ్ము మబ్బుల్లా ఎగసిపడుతోందని, చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాస సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని ఎంపీ



డా.కడియం కావ్య తెలిపారు. కేంద్రం చెబుతున్న నివేదికలకు భిన్నంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఉన్నాయని పేర్కొంటూ, కేవలం కాగితాలపై కాకుండా వాస్తవంగా దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించే చర్యలు అమలు చేయాలని కేంద్రాన్ని ఎంపీ కోరారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఉత్కృష్ట పతకాన్ని అందుకున్న డీసీపీ రాజమహేంద్ర నాయక్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పోలీస్ విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను కేంద్ర ప్రభుత్వం బెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ కు ప్రకటించిన ఉత్కృష్ట పతకాన్ని, బుధవారం సీపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా డిసిపి రాజమహేంద్ర నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డీసీపీకి అభినందనలు తెలియజేయడంతో పాటు విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే అధికారులకు శాఖా పరమైన గుర్తింపుతో పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు కూడా లభిస్తుందని సిపి తెలియజేశారు. 2010 డీఎస్పీగా పోలీస్ శాఖలో చేరిన రాజమండ్రి నాయక్ నెల్లూరు జిల్లాతో, వరంగల్ సిసిఎస్, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో డి.ఎస్పీగా పని చేసి 2017 అదనపు ఎస్పీగా భూపాలపల్లి, ఇంటెలిజెన్స్ పనిచేసి, 2021లో ఎస్పీ పదోన్నతి పొంది ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసారు ప్రస్తుతం సెంట్రల్ జోన్ డీసీపీ ఎంతో సమర్ధవంతంగా పనిచేయడంమే కాకుండా తను పని చేసిన సమయంలో ఎన్నో కీలక కేసులను పరిష్కరించడం డీసీపీ రాజ మహేంద్ర నాయక్ కీలకంగా నిలిచారు. ఈ సందర్భంగా వెస్ట్ జోన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది డీసీపీ అభినందనలు తెలిపారు.



## వరంగల్ కలెక్టర్ ఛాంబర్ లో పోలింగ్ సిబ్బందికి ర్యాండమైజేషన్ ప్రక్రియ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జనరల్ అబ్జర్వర్ కిల్లు శివకుమార్ నాయుడు సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అనుసరిస్తూ ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టగా, కలెక్టర్, జనరల్ అబ్జర్వర్‌లు దానిని నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ విధులు నిర్వర్తించేందుకు రెండవ ర్యాండమైజేషన్ ద్వారా మొత్తం 80 మంది ప్రిసైడింగ్ అధికారులు, 80 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 240 మంది ఇతర పోలింగ్ అధికారులను కేటాయించారు.పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీఓ సుమ, డిపిఓ కల్పన, డిబిసిడిఓ పుష్పలత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

- డాక్టర్ వన్నాల వెంకటరమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బుధవారం వరదన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డు అభ్యర్థి ఉత్తలూరి కృష్ణవేణి గెలుపు కొరకై ఇంటింటా ప్రచారంలో భాగంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణా పాల్గొని ఓటర్లకు బిజెపి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో 9వ వార్డు బిజెపి ఎన్నిక ఇంచార్జ్ జిల్లా నాయకులు పొనగోటి వెంకట్రావు, వార్డు కన్వీనర్ రంజన్ కుమార్,రామగిరి విష్ణు,స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ చేనేత దర్రీకి భౌగోళిక గుర్తింపు

- గ్లోబల్ ఐడెంటిటీ పై కార్మికులకు అవగాహన శిబిరం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్లో నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, నోయిడా, ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో, టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, హ్యాండ్లూమ్స్ అభివృద్ధి కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో, భౌగోళిక సూచిక యూజర్ అధి కరణ శిబిరంను పద్మశాలి ట్రస్ట్ ఫంక్షన్ హాల్, కొత్తవాడ, వరంగల్ లోవిజయ వంతంగా నిర్వహించబడింది.దీనికి ముఖ్య అతిథులుగా బి.ఎస్. గణేశా, నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రీజినల్ ఇన్‌చార్జ్, హైదరాబాద్, శ్రీ తేజస్ ఎస్.జె., సీఈఓ, టాగ్, బెంగళూరు, శ్రీ కె. జయరావు, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్, వరంగల్, శ్రీ చిప్ప వెంకటేశ్వర్లు నేత, వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విచ్చేసినారు. ఈ శిబిరం యొక్క ప్రధాన ఉద్దేశ్యం స్థానిక చేనేత కార్మికులకు భౌగోళిక సూచికసర్టిఫికేట్ పొందడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం నమోదు ప్రక్రియలో వారికి మార్గదర్శనం చేయడం జరిగింది. సర్టిఫికేషన్ ద్వారా "వరంగల్ దర్రీలు" వంటి సంప్రదాయ హ్యాండ్లూమ్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, మార్కెట్ విస్తరణ, లాభదాయ కతను పొందగలరు.ఈ కార్యక్రమంలో ప్రసంగించిన అధికారులు, బ్రాండ్ ప్రాంతానికి బ్రాండ్ విలువను పెంచడమే కాకుండా "మేక్ ఇన్ ఇండియా" కార్యక్ర మానికి తోడ్పడుతుంది, ఎగుమతులను పెంచుతుంది హ్యాండ్లూమ్ ఉత్పత్తులకు విలువను జోడిస్తుంది అని పేర్కొన్నారు. సర్టిఫికేషన్ ద్వారా కళాకారులను శక్తివంతం చేయడం తో పాటు సంప్రదాయాలు తో కూడిన విలువలు నేతదారుల పద్ధతులను రక్షించడం అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త అవకాశాలను



సృష్టించడం సాధ్యమవుతుందని శిబిరం ద్వారా తెలియజేయబడింది. ఈ కార్యక్రమం వరంగల్ దర్రీల గుర్తింపును బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. స్థానిక నేతదారుల కళాత్మకతకు ప్రపంచ వేదికపై తగిన గుర్తింపు లభించేలా చేస్తుందిఈ కార్యక్రమంలో వై. శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్, చేనేత జౌళి శాఖ, వరంగల్, శ్రీ బి. వెంకటేశ్వర్లు, డీ ఎంఓ, టెస్కో, వరంగల్, శ్రీ పుగులేంటి, అసిస్టెంట్ డైరెక్టర్, వీవర్స్ సర్వీస్ సెంటర్, హైదరాబాద్, శ్రీమతి బి. సునీత, డెవలప్‌మెంట్ ఆఫీసర్, హన్మకొండ, శ్రీ ప్రవీణ్ కుమార్, హ్యాండిక్రాఫ్ట్ ప్రమోషన్ ఆఫీసర్, హస్తకళ సేవా కేంద్రం, వరంగల్, శ్రీ పంతగాని శ్రీనివాస్, కోఆపరేటివ్ సొసైటీ అసోసియేషన్ అధ్యక్షుడు, వరంగల్, శ్రీ యెల్లగం చిన్న కొమరయ్య, పద్మశాలి ఫంక్షన్ హాల్ అధ్యక్షుడు, వరంగల్, శ్రీ డి .ఎస్. మూర్తి, మాజీ అప్కో డైరెక్టర్ తో పాటుగా చేనేత/మాక్స్ సంఘాల అధ్యక్షులు చేనేత కళాకారులు పాల్గొన్నారు.

# పరకాల మున్సిపాలిటీ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దాం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి.గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వలన పరకాల పట్టణం అభివృద్ధిలో నిర్లక్ష్యానికి గురైనది పరకాల పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నాం బుధవారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మూడవ వార్డు అభ్యర్థి శ్రీమతి పోరండ్ల మౌనిక వేణు మరియు 4వ వార్డు అభ్యర్థి ఏకు దివ్య విద్యాసాగర్ 16 వ వార్డు అభ్యర్థి బండి శ్రీధర్ గెలుపునకై టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ దొమ్మటి సాంబయ్య మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపుని చ్చారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి దూరమైన పరకాల పట్టణం నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో మంచినీటి వ్యవస్థ, సిసి రోడ్, డ్రైనేజ్ వ్యవస్థతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నా మన్నారు. పట్టణాన్ని మోడల్ మున్సిపా లిటీగా తీర్చిదిద్దుతున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి, సంక్షేమం, ముసుగులో దోచుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ



పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డ్స్, ఉచిత బస్సు ప్రయాణం,500రూ గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,తదితర సంక్షేమ పథకాల అమలు పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నామన్నారు.పరకాలను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాస్క్ సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్సిటీలో హెల్త్ క్యాంప్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్ లో బుధవారం ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. హైదరాబాద్ లోని రెనోవ దావకాన చైర్మన్ పెద్దిరెడ్డి శ్రీధర్ రెడ్డి సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ హెల్త్ క్యాంప్ ను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన రెనోవ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి శ్రీధర్ రెడ్డి, వైద్య బృందం కళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు, విద్యార్థులకు ఉచితంగా వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు ఉద్యోగస్తుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు.వైద్య శిబిరంలో రక్తపోటు పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరిశీలన, గుండె సంబంధిత వ్యాధుల గుర్తింపు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్యులు తగిన సూచనలు, ఆరోగ్య పరిరక్షణపై మార్గని ర్దేశం అందించారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ కళాశాల ఉద్యోగస్తుల నుంచి విశేష స్పందన పొందింది.ఈ కార్యక్ర మంలో రెనోవ హాస్పిటల్ వైద్య బృందం నుంచి డా. అభినయ్ కుమార్, డా. కృష్ణ ప్రభాకర్, డా. రాధిక, డా. రేవతి, డా. తరుణ్ రెడ్డి, డా. భాస్కర్ గట్ల పాల్గొన్నారు.




డా. బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సిబ్బంది ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. ఈ సందర్భంగా డా. వై. వెంకటేశ్వర్లు డైరెక్టర్ ఎల్.ఎస్.ఎస్.బి, ప్రొఫెసర్ రబీంద్రనాథ్ సోలోమన్ డైరెక్టర్ ఈఎంఆర్ అండ్ ఆర్సీ, డా. వేణుగోపాల్ రెడ్డి పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, డాక్టర్ ప్రవీణ్ , ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ హాజరయ్యారు. ఉచితంగా నిర్వహించిన ఈ ఆరోగ్య శిబిరం ఉద్యోగస్తులలో ఆరోగ్య అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని కళాశాల వర్గాలు వెల్లడించాయి.

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకుని వరంగల్ జిల్లా కార్యాలయాల ప్రాంగణం లోని డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ) ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ప్రారంభించారు.మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపా యాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మునిసిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు




నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి,డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, ఆర్డీఓ సుమా డిపిఓ కల్పన, డిబిసిడిఓ పుష్పలత, ఆదనవు పీఆర్ ఓ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో పులి సంచారం కేవలం వదంతులే

- సీఐ సత్యనారాయణ రెడ్డి.2

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

జనగామ పట్టణంలోని ప్రిస్టన్ గ్రౌండ్ పరిసరాల్లో ఇతర ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తోందంటూ సోషల్ మీడియాలో వాట్సాప్ ఫేస్ బుక్ వైరల్ అవుతున్న వార్తలను నమ్మవద్దని జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు.అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు పులికి సంబంధించినవిగా ప్రచారంలో ఉన్న పాత వీడియోలు, ఫోటోలను సృష్టించి ప్రజలను భయాందోళనలకు గురిచేయడం చట్టరీత్యా నేరం. అటువంటి తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసే వారిపై లేదా ఫార్వర్డ్ చేసే వ్యక్తులపై కఠినమైన న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.ప్రజలకు సూచనలు అప్రమత్తంగా ఉండండి కానీ భయపడకండి ఏవైనా వన్యప్రాణుల కదలికల గురించి అనుమానం ఉంటే సొంతంగా ప్రచారాలు చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.నిజానిజాలు తెలుసుకోండి అధికారికంగా అటవీ శాఖ లేదా పోలీస్ శాఖ నుంచి ప్రకటన వచ్చే వరకు సోషల్ మీడియాలో వచ్చే పోస్ట్‌లను నమ్మకండి పోలీసుల సహకారం ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా సందేహం ఉంటే వెంటనే స్థానిక జనగామ పోలీసులను కానీ డయల్ 100 లో సంప్రదించాలని కోరారు."శాంతి, భద్రతలకు విఘాతం కలిగించేలా అసత్య వార్తలు వ్యాప్తి చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలి.



# కామారెడ్డి పట్టణంలో గుర్తుతెలియని పురుష మృతదేహం భాగాలు లభ్యం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీ, సి ఎస్ ఐ చర్చ్ కాంపౌండ్ , సి ఎస్ ఐ స్కూల్ సమీపంలో 02.02.2026 తేదీన ఒక గుర్తుతెలియని పురుష మృతదేహం భాగాలు లభ్యమయ్యాయి.

**సంఘటన వివరాలు:**

తేదీ 02.02.2026 నాడు తేదీన ఉదయం 08:00 గంటల సమయంలో, జూ× చర్చ్ కాంపౌండ్ సమీపంలోని ఓ పాడుబడ్డ బావి వద్ద తీవ్రమైన దుర్వాసన రావడంతో స్థానికులు గమనించారు. బావిలో పరిశీలించగా తెల్లని ప్లాస్టిక్ సంచి లో మానవ కాళ్లు కనిపించాయి. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ అధికారులు బావిలో నుంచి ప్లాస్టిక్ కవర్‌ను బయటకు తీసి పరిశీలించారు.

పరిశీలనలో,

- అవి పురుషునికి చెందిన మృతదేహ భాగాలు అని,
- నడుము నుంచి మోకాళ్ల వరకు శరీర భాగం,- మోకాళ్ల కింద రెండు కాళ్లు వేర్వేరుగా కట్ చేయబడి ఉన్నట్లు,
- శరీరం తీవ్రంగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్నట్లు గుర్తించబడింది.మృతదేహ స్థితిని బట్టి,-మృతుడు సుమారు 2535 సంవత్సరాల వయస్సు కలిగి ఉండవచ్చని,
- 45 రోజుల క్రితం మృతి జరిగి ఉండవచ్చని అంచనా వేయబడింది. మృతదేహంలోని తల నుంచి నడుము వరకు భాగం లభించలేదు. ఇది మృతుడిని ఇతర ప్రాంతంలో హత్య చేసి, శరీరాన్ని ముక్కలుగా చేసి, ఆధారాలు దాచే ఉద్దేశంతో బావిలో పడేసినట్లు అనుమానించబడుతోంది.

**మృతుడి గుర్తింపు (లభ్యమైన వివరాలు):**

- లింగం: పురుషుడు
- వయస్సు: సుమారు 2530 సంవత్సరాలు
- శరీర స్థితి: కుళ్లిపోయినది
- లభ్యమైన భాగాలు: నడుము నుంచి మోకాళ్ల వరకు శరీర భాగం, మోకాళ్ల కింద రెండు కాళ్లు



- వస్త్రాలు / ఆభరణాలు: సంఘటన స్థలంలో లభించిన మృతదేహ భాగాల వద్ద, గ్రే రంగు డ్రాయర్ ఒకటి లభించగా, అందుపై "ఙూచీహీూ=" అనే బ్రాండ్/పేరు ఉన్నట్లు గుర్తించబడింది.

**- ఇతర ప్రత్యేక గుర్తులు:**

కుళ్లిన స్థితి కారణంగా స్పష్టంగా గుర్తించ లేకపోయారుఈ ఘటనపై కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.89/2026, ఖ/o 103(1), 238 దీచీూ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టబడింది.

ప్రజలకు పట్టణ ఎస్హెచ్ఓ విజ్ఞప్తి చేస్తూ,ఈ వివరాలకు సంబంధించిన

- ఎవరికైనా గుర్తుతెలియని వ్యక్తి అదృశ్యమైన సమాచారం,
- పై వివరాలకు సరిపోలే వ్యక్తి గురించి సమాచారం,
- లేదా ఈ ఘటనకు సంబంధించి ఏదైనా కీలక ఆధారం ఉన్నట్లయితే, వెంటనే క్రింది నంబర్‌కు సమాచారం ఇవ్వగలరు.
- అదేవిధంగా ఈమధ్య మీ పరిసర ప్రాంతాలలో , మీ బంధువులలో మరియు మీ కుటుంబంలో ఎవరైనా మగ వ్యక్తులు తప్పిపోయిన ఎడల మాకు సమాచారం ఇవ్వగలరు.

**సంప్రదించవలసిన అధికారి:**

ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కామారెడ్డి టౌన్ సెల్ నంబర్: 8712686145

సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి మరియు 10,000/- రూపాయల పరితోషకం అందిచబడును అని స్టేషన్ హౌస్ ఆఫీసర్ పేర్కొన్నారు.

# ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డిలను అభినందించిన జిల్లా ఎస్పీ

## - స్వయంగా పదోన్నతి పట్టీలను అలంకరించిన ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పోలీసు శాఖలో క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పేర్కొన్నారు. ఏఆర్ కానిస్టేబుల్ నుండి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సిహెచ్. శ్రీధర్ మరియు ఏ. శ్రీనివాస్ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భుజాలపై పదోన్నతి పట్టీలను స్వయంగా అలంకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పదోన్నతులు పోలీసు శాఖలో మరింత బాధ్యతను పెంచుతాయని, పదోన్నతి పొందిన వారు అదే రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే వారికి ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని, ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేయాలని ఆయన సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.





# మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి: రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కళాభారతి భవన్‌లో పోటీ చేస్తున్న అభ్యర్థుల కోసం నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుమోహన్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ఎన్నికల నిబంధనల పై విస్తృతంగా సూచనలు చేశారు.ఈ సందర్భంగా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుండి ఫలితాలు ప్రకటించే తేదీ వరకు చేసిన ఎన్నికల ఖర్చులన్నింటినీ ప్రతిరోజూ ఖచ్చితంగా లెక్కలలో నమోదు చేయాలని, రిటర్నింగ్ అధికారి అందజేసిన ఖర్చుల రిజిస్టర్‌లో బిల్లులు,వోచర్లు, రసీదులతో సహా నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత తేదీల్లో ఖర్చుల ఖాతాలను వ్యయ పరిశీలకుడు లేదా అధీకృత అధికారికి తనిఖీ కోసం సమర్పించాల్సిందిగా తెలిపారు.ఎన్నికల ప్రచారం కోసం వాహనాల వినియోగం, లౌడ్ స్పీకర్ల ఏర్పాటు, బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఊరేగింపులు నిర్వహించేందుకు ముందస్తుగా రిటర్నింగ్ అధికారి లేదా సహాయ రిటర్నింగ్ అధికారి నుండి వ్రాతపూర్వక అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా వాహనాలు లేదా లౌడ్ స్పీకర్లు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని,అభ్యర్థులు ఎన్నికల ఏజెంట్, పోలింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లను నిర్ణీత ఫార్మాట్లలో నియమించుకుని, రిటర్నింగ్ అధికారి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ , ఓట్ల లెక్కింపు సమయంలో అధికారులు జారీ చేసే సూచనలు, ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మోడల్ కోడ్



ఆఫ్ కాండక్ట్‌ను కచ్చితంగా అమలు చేయాలని, ఎటువంటి ప్రలోభాలు, బెదిరింపులు, లంచాలు లేదా ప్రభుత్వ యంత్రాంగం దుర్వినియోగం చేయరాదని అధికారులు స్పష్టం చేశారు. మోడల్ కోడ్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, ఫలితాలు ప్రకటించిన తర్వాత చట్టబద్ధమైన వ్యవధిలోపు ఎన్నికల వ్యయ ఖాతాల తుది లెక్కలను సమర్పించాలని తెలిపారు. ఎన్నికలనిబంధనలపై ఏవైనా సందేహా లుంటే రిటర్నింగ్ అధికారి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్అధికారిని సంప్రదించవచ్చనిఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సమా వేశంలో ఆర్డీవో, కామారెడ్డి, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ (ూజుూ), అకౌంట్స్ విభాగం సిబ్బంది,తహసీల్దార్ కామారెడ్డి లతో పాటు పోటీ చేసే అభ్యర్థులు,తదితరులు పాల్గొన్నారు.

# అవకాశమిస్తే 24 వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

## - బిజెపి అభ్యర్థి రాపల్లి శ్రీధర్ హామీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీ 24వ వార్డు అభివృద్ధిలో వెనుకబడి ఉండటం బాధాకరమని, తనకు ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బిజెపి అభ్యర్థి రాపల్లి శ్రీధర్ అన్నారు. బుధవారం ఆయన వార్డులోని పలు వీధుల్లో ప్రచారం నిర్వహించి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ వార్డులో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని, తాను గెలిచిన వెంటనే రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేస్తానని తెలిపారు. ప్రతి ఇంటికి సురక్షితమైన మినరల్ వాటర్ అందించే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గతంలో సుభాష్ నగర్ తొమ్మిదో వార్డు కౌన్సిలర్ గా సేవలందించానని తాను లయన్స్ క్లబ్ ద్వారా అనేక సామాజిక సేవలు అందించి ప్రజల మన్ననలు పొందానని గుర్తుచేశారు. గత కొద్ది రోజులుగా 24 వార్డులో ఒంటరిగానే ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నాను.ప్రజలందరూ నన్ను తమ ఇంటి కొడుకులా, అన్నలా భావిస్తున్నారు.మీ ఇంట్లో ఒక వ్యక్తిలా సేవ చేసేందుకు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి" అని ఆయన విజ్ఞప్తి చేశారు.







# పిట్లం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పిట్లం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడి, రోల్ కాల్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ వారు నిర్వహిస్తున్న విధులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఆర్థిక నేరాలు, దొంగతనాలపై సమీక్ష నిర్వహించి, నేరాల నివారణకు విజిబుల్ పోలీసింగ్ మరియు గస్తీ పెంచాలని ఎస్ఐ గారికి ఆదేశాలు ఇచ్చారు.అలాగే సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ వెంట బాన్సువాడ డి.ఎస్.పి విట్టల్ రెడ్డి ఉన్నారు.



# డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సాగు పద్ధతులపై అవగాహన సదస్సు

**కోటగిరి, ఫిబ్రవరి 4, నీలగిరి వార్త ప్రతినిధి.**

డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సాగు పద్ధతుల పై రైతులకు అవగాహన సదస్సు నిజాంబాద్ జిల్లా కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు వరి పంటలో ఆధునిక సాగు పద్ధతి పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విత్తనాల గురించి ఫర్టిలైజర్ గురించి డ్రిల్ డ్రం పీడర్ వాడకంతో నేరుగాడాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సాగు పద్ధతుల పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా విత్తనాల గురించి మరియు ఫర్టిలైజర్ గురించి డ్రిల్ డ్రం పీడర్ వాడకంతో నేరుగా వరి విత్తనం తడి పొడి పద్ధతి ఉపయో గల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి విలేజ్ రైతులతో బాన్సువాడ నియోజకవర్గం సేవా కార్యకర్త తోట శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది వరి విత్తనం తడి పొడి పద్ధతి ఉపయో గల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి విలేజ్ రైతులతో బాన్సువాడ నియోజకవర్గం సేవా కార్యకర్త తోట శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది.



# గడప గడపకు గులాబీ ప్రచారం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఏ జూన్ మొదటి వార్డు అల్లూరి సీతారామరాజు నగర్ తారక రామా కాలనిలో బుధవారం గులాబీ పార్టీ నాయకులు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. భారాస పార్టీ బలపర్చిన సిపిఐ అభ్యర్థి కౌడాగని సాంబయ్యా గెలుపు కోసం భారాస సీనియర్ నేత పంజాల ఈశ్వర్ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పంజాల ఈశ్వర్ మాట్లాడుతూ అభ్యర్థి సాంబయ్యా విలువలతో కూడిన కరుడుగట్టిన సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు అని అన్నారు. సుదీర్ఘ కాలం సింగరేణిలో విధులు నిర్వహించిన సాంబయ్యా ఎఐటియుసి యూనియన్ అధ్వర్యంలో కార్మికుల కోసం జరిగిన అనేక పోరాటాల్లో భాగస్వామ్యం అయ్యారు అన్నారు. రామక్రిష్ణ పూర్ పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం గళం వినిపిస్తు ప్రజల బాగోగులు కోరుకునే వ్యక్తి సాంబయ్యా గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాలతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రచారంలో పోగుల మల్లయ్య, అసనవేణి సత్యనారాయణ, పూరెల రవి, శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 6న ప్రెస్ మీట్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

## - రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తేదీ: 6 ఫిబ్రవరి శుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ నందు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులుడా చీమ శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరుగు ప్రెస్ మీట్ ను 33 జిల్లాలలోని ఉద్యమకారులు కళాకారులు కన్వీనర్లు మండల కన్వీనర్లు అధ్యక్షులు కో-ఆర్డినేటర్లు కవులు రచయితలు సాహితీవేత్తలు గాయకులు మహిళా కళాకారిణి మణులు పాల్గొనుటకు జిల్లాల లోని అధ్యక్షులు పూర్తి బాధ్యతలు తీసుకొని అందర్నీ పాల్గొనుటకు కృషి చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు వెన్నమల్ల వెంకటేష్ గడ్డం సుధాకర్ మొదలగు జిల్లాల ఇన్చార్జిలు కళాకారులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడిని పోలీస్ స్టేషన్లో అప్పగింత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఈ బాబు తప్పిపోయి గాంధీనగర్ రోడ్ నెం3 లో తిరుగుతిండగా ఋఖఅశ్రీ 100 కాల్ చేయగా, పోలీస్ స్టేషన్ కి తెచ్చాము. ఎవరికీ అయినా ఆచూకి తెలిస్తే చెప్పగలరు.

వివరాలు బాబు తెలుపడం లేదు. ఎవరైనా ఇతన్ని గుర్తించినచో పి.ఎస్ కి తెలుపగలరు. జవశ్రీశ్రీ. 8712686145



# అనుపురం అంగన్వాడి కేంద్రంలో అక్షరభ్యాసం అన్నప్రాసన కార్యక్రమం

- సర్వంచ్ ఉప సర్వంచ్ ఆద్వర్యంలో బాలమృతం గుడ్లు పాలు పంపిణీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ అన్నపురం గ్రామంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రంలలలో నూతన సర్పంచ్ షేర్ల రాజేశ్వరి ఉప సర్పంచ్ వనపట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని పిల్లలకు పోషకర బలమృతం గుడ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు ఏఎల్ఏంఎస్సి కమిటీ సభ్యులు తల్లులు ఏఎన్ఎం మందర ఆశ వర్కర్ మరియు అనుపురం అంగన్వాడి టీచర్లు ఉజ్వల విమల తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.





# పి ఎస్ హెచ్ ఎం ఎ-తెలంగాణ రాష్ట్ర డైరీ ని ఆవిష్కరించిన

- తెలంగాణరాష్ట్ర శాసనసభ సభాపతిగడ్డం ప్రసాద్ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పి ఎస్ హెచ్ ఎం ఎ రాష్ట్ర డైరీ ని తెలంగాణ రాష్ట్ర శాసనసభ పతి గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీద ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ గౌడ్ , రాష్ట్ర కోశాధికారి గాల య్య , రాష్ట్ర అధ్యక్షులు పద్మారావు గారు, రాష్ట్ర గౌరవ సలహాదారు బల్ల బాలరాజు, రాష్ట్ర సలహాదారు శివరాజ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు కమల, భాగ్యరేఖ, రాష్ట్ర సలహాదారు పాలమూరు నిరంజన్, శివ శంకర్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉస్మాన్ అలీ రాష్ట్ర కార్యదర్శి బాలరాజ్, అధ్యక్షులు వెంకటయ్య , నరసింహ సార్ , రాములు , నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు చెన్నయ్య, కార్యదర్శి వెంకటయ్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి అంజనేయులు, కోశాధికారి కిషన్, ఉపాధ్యక్షులు జయరాజ్, గోప్య, చంద్రయ్య, విజయ్ కుమార్, తదితరులు పాల్గొని డైరీ ఆవిష్కరణ విజయవంతం చేయడం జరిగింది.



# కాంగ్రెస్‌కు ఓటేసి కష్టాలు తెచ్చుకున్నాం

- మళ్లీ ఆ పొరపాటు చేయకుండా ఉందాం
- మెదక్ మున్సిపల్ ప్రచారంలో పద్మాదేవేందర్

**మెదక్,ఫిబ్రవరి 4 నీలగిరి వార్త**

గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి కష్టాలు తెచ్చుకున్నామని, మున్సిపల్ ఎన్నికల్లో ఆ తప్పిదం చేయకుండా బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మెదక్ మున్సిపల్ పరిధిలోని 1,2,3,4 వార్డులో అభ్యర్థులు చెప్యాల. రాజవ్వ సంజీవ్,ఎరుకల. ఎల్లయ్య, కొట్టాల.లలితమ్మ విశ్వం, ధర్మశెట్టి. స్వరూపలతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎరువులు సకాలంలో అందజేస్తూ ఇబ్బందులు లేకుండా చూసారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కోసం రైతులు క్యూ కడుతున్నారని చెప్పారు. మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి నీరు సరఫరా చేసి మహిళల ఇబ్బందులను తీర్చాలని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నీటి సమస్య తీవ్రంగా ఉన్న పట్టించుకునేవారు లేకుండా పోయారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను నేడు ప్రజలు గుర్తు చేసుకుంటూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేస్తామని అంటున్నారని వెల్లడించారు. ఏ ఇంటికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రూ.2 వేల పింఛన్లు రూ.4 వేలు చేస్తానని ఇవ్వలేదని, ఇండ్లు ఇస్తామని ఇవ్వలేదని, స్కూటీలు రాలేదని, తులం బంగారం ఇవ్వలేదని, మహిళలకు రూ.2,500 ఇస్తామని ఇవ్వలేదని,రూ.5 లక్షల విద్యా గ్యారెంటీ ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి రాలేదని ప్రజలు అంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి, ప్రజలను మోసం చేసి, మభ్యపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖచ్చితంగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు.ఎమ్మెల్యే సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నామని, అనాధలను ఆదుకుంటున్నామని ప్రచారం చేశారని , అభివృద్ధి ఎక్కడ జరిగింది, ఎవరిని ఆదుకున్నారని ప్రశ్నించారు. కేసులు పెడతామని భయభ్రాంతులకు కూడా చేస్తే ఇక్కడ భయపడే వారు ఎవరు లేరని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కొట్టాల. విశ్వం,భీమారి. కిషోర్,వార్డ్ ఇంచార్జిలు హవేళిఘనాపూర్ సర్పంచ్ మ్యాకల. సాయిలు,ఉప్ప సర్పంచ్ వడ్ల రాజు,పట్టణ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బేషరతుగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి క్షమాపణ చెప్పాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యవ ఓంత్రి పవన్ కళ్యాణ్ పైన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి అని కామారెడ్డి జిల్లా జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జనసేన పార్టీ ఆంధ్ర కోసం పెట్టిన పార్టీ కాదు జాతీయ సమగ్రత కోసం పెట్టిన పార్టీ జనసేన పార్టీ,పార్టీ పై ప్రాంతీయ విబేధాలు సృష్టించాలి చూస్తే జనసేన పార్టీ ఊరు కోదు అని పార్టీ నాయకులు లక్ష్మీనర్సగౌడ్, కోలా శరత్, మానేకర్ సరిత హెచ్చరి ంచారు. జనసేన పార్టీ అభిర్భవించిన రోజు 14 మార్చి 2014 న కాంగ్రెస్ హటావో దేశ కి బచావో అని పవన్ కళ్యాణ్ నినాదంతో కేంద్రంలో నామ రూపం లేకుండా పోయిన పార్టీ మీది అలాగే ఎన్నికల పర్యటన లో భాగంగా కామారెడ్డి కి వచ్చిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ షబ్బీర్ అలీ కి హటావో కామారెడ్డి కి బచావో అనే నినాదంతో షబ్బీర్ అలీ పరిస్థితి మరిచిపోయారా మహేష్ కుమార్ గౌడ్ ఒక సారి గుర్తు తెచ్చుకోండి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పవన్ కళ్యాణ్ పర్యటనతో మీకు మీ పార్టీకి డిపాజిట్ రావు అని భయంతో పవన్ కళ్యాణ్ పైన అనుచిత వాఖ్యలు చేస్తే తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మీ పార్టీ కి కర్ర కాల్చి వాత పెడతారు అని గుర్తు చేస్తున్నాం. ఇప్పటి తో అయిన ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలి అని కామారెడ్డి జనసేన



పార్టీ నాయకులు హెచ్చరిస్తున్నారు. ఈ మీడియా సమావేశంలో కామారెడ్డి జనసేన పార్టీ నాయకులు నక్క మల్లేష్ పి శ్రీకాంత్ యాదవ్ నవీన్ జీవన్ నాయక్ దినేష్ ప్రసాద్ కామిశెట్టి ప్రమోద్ గాలి పవన్ కుమార్ యాదవ్ లు పాల్గొన్నారు.

# కేబుల్ టీవీ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ వచ్చే వరకు పోరాటం

- ఆస్కాని మారుతి సాగర్

**నీలగిరివార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న రిపోర్ట ర్లకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసే వరకు తమ యూనియన్ పోరాటం కొన సాగిస్తుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టి యు డబ్ల్యూ జె 143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు. బుధవారం సూరారం ప్రెస్ క్లబ్ భవనంలో కుత్బుల్లాపూర్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. కుత్బుల్లాపూర్ అధ్యక్షులు సుగ్రీవుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మారుతి సాగర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో జర్నలిస్టుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సుమారు 23 వేల మందికి అక్రిడిటేషన్లు ఇప్పించగలి గామని ఆయన గుర్తు చేశారు. 103 జీవో వచ్చినప్పటికీ కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, వారికి న్యాయం జరిగే వరకు యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుత్బుల్లాపూర్ పరిధిలో ఎన్ని యూనియన్లు ఉన్నప్పటికీ, ప్రెస్ క్లబ్ భవనం అనేది జర్నలిస్టులందరి ఉమ్మడి ఆస్తి అని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు వర్తిం చేలా, మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా భవిష్యత్తు కార్యచరణ ఉంటుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు శివాజ్, ఉద్దండాపురం వెంకటేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, కుత్బుల్లాపూర్ మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, గౌరవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధి కారి ఎర్రోళ్ల బాబు, సందీప్, శివ, టెంజు కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, కో-కన్వీనర్ ఉదయ్‌తో పాటు పలువురు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేములవాడ లో రాత్రివేళా తగ్గని ఎన్నికల వేడి

- 9వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ మాధవి రాజు ముమ్మర ప్రచారం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ ఎన్నికల సమరం క్లైమాక్స్ దశకు చేరుకోవడంతో అభ్యర్థుల ప్రచారం రాత్రివేళల్లోనూ హోరెత్తుతోంది 9వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి, మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు తన వార్డులో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. చీకటి పడినా లెక్కచేయకుండా వార్డులోని ప్రతి వీధిలో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు గతంలో తాను మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన కాలంలో వేములవాడ పట్టణంతో పాటు తన వార్డులో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆమె ప్రజలకు వివరిస్తున్నారు అభివృద్ధి పనుల పట్ల ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి తాను మరోసారి మీ ముందుకు వచ్చానని, తనను గెలిపిస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే వేములవాడ సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆమె స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో కూడా ప్రజలు ఇళ్ల వద్దకు వస్తున్న మాధవి రాజుకు ఘనస్వాగతం పలుకుతూ తమ మద్దతు తెలుపుతున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో విశ్రాంతి లేకుండా అర్ధరాత్రి వరకు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు




# కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రా సీఎం రేవంత్ రెడ్డి బినామీ

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 4 నీలగిరి వార్త**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ స్కాములను ఒక్కొక్కటిగా బయటపెడుతున్నామని, మూసీ నది పేరిట లక్షల కోట్ల దోపిడీని బీఆర్ఎస్ అడ్డుకుందని అన్నారు. లగచర్లలో అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవాలని చూస్తే బీఆర్ఎస్ అడ్డుకుందని, హిల్ట్ పాలసీలో లక్షల కోట్ల కుంభకోణాన్ని బీఆర్ఎస్ బయటపెట్టిందని చెప్పారు. అలాగే, సింగరేణి అవినీతినీ తమ పార్టీ బయటపెట్టిందని కేటీఆర్ వెల్లడించారు. కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి బినామీ కంపెనీగా కేటీఆర్ అభివర్ణించారు. జనవరి 23న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కేఎల్ఎస్ఆర్‌పై సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చిందని, దివాళా తీసిన కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తున్నారని సుప్రీంకోర్టు ప్రశ్నించిందని ఆయన చెప్పారు. కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రాకు రూ.6 వేల కోట్ల టెండర్లు ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి బినామీ చీఫ్ మినిస్టర్ అని, ఆయన్ను వెనుక నుంచి వేరే వాళ్లు నడిపిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కేఎల్ఎస్ఆర్‌కు అప్పగించారని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డిపై గతంలో రైడ్స్ జరిగితే అందులో కేఎల్ఎస్ఆర్ కంపెనీ రేవంత్ రెడ్డి బినామీ కంపెనీ అని ఐటీ శాఖ అనుమానం వ్యక్తం చేసిందన్నారు. కేఎల్ఎస్ఆర్ కంపెనీలో రేవంత్ రెడ్డి బినామీ పెట్టుబడులు ఉన్నాయని 2018లోనే ఐటీ చెప్పిందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సీఎం కాగానే కేఎల్ఎస్ఆర్‌కు రెక్కలు వచ్చాయన్నారు కేటీఆర్. మెదక్‌లో ఆర్ అండ్ బి వర్క్స్, షాద్‌నగర్ పరిగి రోడ్, ఇరిగేషన్ వర్క్స్ ఇచ్చారని కేటీఆర్ అన్నారు. 2023 జులై నుంచి కేఎల్ఎస్ఆర్ కంపెనీ దివాళా తీసిందని ఆయన చెప్పారు. బినామీ బాగోతం బయటకు రాకుండా ఉండటం కోసం దావోస్ నుంచి బాగోతం నడిపారని మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. కేఎల్ఎస్ఆర్ సంస్థకు ఇచ్చిన కాంట్రాక్టులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దావోస్‌లో సీఎం మాయమయ్యారనే వార్తలు వచ్చాయన్నారు. బినామీ బాగోతాలు చక్కబెట్టుకోవడం కోసమే ముఖ్యమంత్రి మాయమయ్యారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కేఎల్ఎస్ఆర్ కంపెనీ నుంచి రేవంత్ రెడ్డి కుటుంబీకులకు చెందిన కంపెనీలకు డబ్బులు బదిలీ అయ్యాయని కేటీఆర్ ఆరోపించారు.

# చందుర్తి మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు వార్డ్ సభ్యులకు సన్మానం

- మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలక పెంటయ్య మండల పద్మశాలి సభ్యులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మరియు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మరియు వార్డ్ నెంబర్లకు సన్మానం కార్యక్రమం అనంతపల్లి గ్రామ సర్పంచ్ చిలుక బాబు లింగంపేట సర్పంచ్ కొక్కుల నరేష్ అనంతపల్లి వార్డు మెంబర్లు స్వర్గం కిరణ్ నర్సింగాపూర్ గ్రామవార్డ్ సబ్యులు యేల్లె బాలకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కార్యదర్శి మద్దిరాల సత్యనారాయణ వేముల శంకరయ్య మాజీ సర్పంచ్ గాజుల సత్తనయ్య చందుర్తి అధ్యక్షులు వెంగళ కృష్ణాహరి ఈగ శేఖర్ వాసం మల్లేశం వేముల శ్రీనివాస్ సిలివేరి రవి అశోక్ సుధాకర్ నరేష్ అన్ని గ్రామాల మండల అధ్యక్షుడు కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీబాలభక్త అభయాంజనేయ స్వామి వార్షికోత్సవము

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరుఆధ్యాత్మికతను పెంపొందిస్తూ ఆలయాల విశిష్టతను కాపాడుతూ సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత అందరిపైనా ఉందని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకులు తాడిమల్ల విజయ వాణి అన్నారు. బుధవారం కొవ్వూరు మండలం వేములూరు గ్రామం నందు వేంచేసి ఉన్న శ్రీ బాల భక్త అభయాంజనేయ ఆలయం నందు 24వ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకులు తాడిమల్ల విజయ వాణి మాట్లాడుతూ గణపవరపు సత్యనారాయణ తండ్రిగారైన నరసింహమూర్తి 24 సంవత్సరాల క్రితం బాల భక్త అభయ ఆంజనేయస్వామి ఆలయాన్ని వేములూరు గ్రామం నందు నిర్మించడం జరిగిందని ఆనాటి నుండి నేటి వరకు గణపవరపు సత్యనారాయణ సత్తిపండు బ్రదర్స్ పర్యవేక్షణలో ఆలయం దిన దిన అభివృద్ధి చెందుతుందని అన్నారు నేడు 24వ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన గణపవరపు సత్య నారాయణ సత్తిపండు బ్రదర్స్ లను అభినందించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు బోడపాటి ముత్యాలరావు కొవ్వూరు పట్టణ బిజెపి అధ్యక్షులు తొరగా విజయ భాస్కరరావు, గణపవరపు సత్తిపండు బ్రదర్స్ మరియు భక్తులు వేములూరు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాలను స్వీకరించారు.



# దేశవ్యాప్త సార్వత్రికసమ్మె ను విజయవంతం చేయాలి ఐఎఫ్టియు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ఫిబ్రవరి 12 వ తేదీన జరిగే "సార్వత్రిక సమ్మె" ను విజయవంతం చేయాలని కొవ్వూరు ఐఎఫ్టియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. కార్మిక సమస్యలు పరిష్కారం కోసం జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని పట్టణ ఐఎఫ్టియు కార్యదర్శి రొంగల హరీష్ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. బి ఓ సిబోర్డు ను తక్షణమే పునరుద్ధరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఎలక్ట్రికల్ వర్కర్స్ అండ్ ప్లంబర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పద్దాల వెంకన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ సమ్మెలో కార్మికులందరూ పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వాలకు చేరే విధంగా ఉద్యమించాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి మరపట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక వర్గానికి తీవ్రమైనటువంటి అన్యాయం జరుగుతుందని జీవన భద్రత లేదని ఆయన అన్నారు. జీవన భద్రత కోసం ఉపాధి కోసం 12వ తారీకు జరిగేటటువంటి సార్వత్రిక సమ్మెలో కార్మికులందరు పాల్గొవాలని అన్నారు. ఈ కార్యక్రమం చిన్నప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు న్యాయం కోసం పోరాటాలే శరణ్యమని అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు బ్రహ్మం, శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాజేష్ తదితరులు పాల్గొని 12వ తారీకు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# బాల్య వివాహాలపై కఠిన నిబంధనలు మార్కాపురం తహసిల్దార్ చిరంజీవి

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే తప్పనిసరిగా కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మార్కాపురం తహసిల్దార్ చిరంజీవి స్పష్టం చేశారు. బుధవారం ఉదయం మార్కాపురం మండల తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రమాదకర సామాజిక దురాచారమని తెలిపారు. ముఖ్యంగా బాలికల ఆరోగ్యం, విద్య, సామాజిక అభివృద్ధిపై దీర్ఘకాలికంగా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను అమలు చేస్తోందని, ప్రజలు కూడా బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహానికి పాల్పడిన వారు మాత్రమే కాకుండా, ఆ వివాహానికి సహకరించిన తల్లిదండ్రులు, బంధువులు, మధ్యవర్తులు, పురోహితులు కూడా చట్ట ప్రకారం శిక్షార్హులేనని తహసిల్దార్ చిరంజీవి పేర్కొన్నారు. బాల్య వివాహం జరుగుతున్నట్టు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సీడీపీఓలు, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు నిర్ణయించారు. ప్రజల సహకారంతోనే బాల్య వివాహాల నివారణ సాధ్యమవుతుందని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు అభిప్రాయపడ్డారు.




# బిల్లులు లేకుండా ఇసుక తరలింపు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎంపీటీసీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ఇసుక రీచ్ నుండి బిల్లులు లేకుండా ఇసుక రవాణా జరుగుతోందని రావూరుపాడు ఎంపిటిసి వీరా హరిబాబు ఆరోపించారు. తాను వేగేశ్వరపురం రీచ్ లో కి వెళ్ళి నప్పుడు లారీలు బిల్లు లేకుండా వెళుతున్నాయని, సాంకేతిక లోపం వల్ల బిల్లింగ్ మెషిన్ పని చెయ్యటం లేదని అందువల్ల బిల్లులు లేవని నిర్వాహకులు చెప్పటం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఒక లారీ వెళ్లిపోగా మరో లారీ అన్ లోడ్ చేసారని తాళ్లపూడి తహసిల్దార్ కు పిర్యాదు చేయగా సంబంధిత వి.ఆర్.ఓ ను రీచ్ లోకి పంపారు. పర్మిషన్స్ ఉన్నాయన్నట్లు తెలుపుతున్నప్పటికి బిల్లులు లేకుండా ఇసుక రవాణా నిబంధనలకు విరుద్ధమే కాబట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# మైనారిటీ అభివృద్ధిపై లంకా దినకర్ తో సయ్యద్ సాదిక్

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధానమంత్రి ఇరవై సూత్రాల అమలు చైర్మన్ శ్రీ లంకా దినకర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైనార్టీ వర్గాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ఆర్థిక సహాయ కార్యక్రమాల పురోగతి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో మైనార్టీలకు అందుతున్న పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని సయ్యద్ సాదిక్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన శ్రీ లంకా దినకర్ ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, 20 సూత్రాల కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని స్పష్టం చేశారు. మైనార్టీల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ భేటీ సానుకూల వాతావరణంలో సాగిందని, భవిష్యత్తులో సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మరింత మేలు చేకూర్చే దిశగా కృషి చేస్తామని ఇరువురు నాయకులు పేర్కొన్నారు.



# శివమాలతో ఇరుముడి ధరించి శ్రీశైలం కు బయలు దేరిన ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి

**మంత్రాలయం, ఫిబ్రవరి 4 నీలగిరి వార్త**

మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం లో శివమాల లో భాగంగా శ్రీ రామలింగేశ్వర స్వామి కి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రుద్రాభిషేకాలు, పంచామృత ఆభిషేకాలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు.అనంతరం శివమాలతో ధరించిన ఇరుముడి తో శ్రీశైలం కు బయలుదేరిన ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి,వారి తో పాటు బాల స్వాములు, ఇతర స్వాములు తదితరులు బయలు జేరి వెళ్లడం జరిగింది.



# వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న - జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

**గోకవరం ఫిబ్రవరి 04 నీలగిరి వార్త ప్రతినిధి**

స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ పక్కన ఉన్న బత్తుల వెంకన్నబాబు, బత్తుల సత్తి బాబు, బత్తుల సూరిబాబు గారు తండ్రి గారు నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయం 34 వ వార్షికోత్సవ కార్యక్రమం లో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు.ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గోకవరం టౌన్ జనసేన అధ్యక్షులు,పదిలం మురళీ కృష్ణ, ముమ్మిడివరపు చిన్నబాబు, చోడిశెట్టి గోపినాథ్,గంటా తేజ, మాదారపు వీరబాబు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



# మానవత సేవ సంస్థ ఆర్థిక సాయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మానవత సేవ సంస్థ ఆధ్వర్యంలో లో పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసారు. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన తాడిపూడి గ్రామవాసి నిరుపేద వృద్ధుడు మంగరాతి అన్నవరం మట్టి ఖర్చుల నిమిత్తం మానవత సేవా సంస్థ తరపున 6 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనది. ఈ కార్యక్రమం లో మానవత అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి రాజశేఖర్, సభ్యులు ప్రసాద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

